ప్రజాశక్తి

ఆదివారం 24 మార్చి 2024 | 8 పేజీలు

ఎన్‌టిఆర్ | కృష్ణా







అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టు వద్ద వాహనాలను తనిఖీ చేస్తున్న కేంద్ర బలగాలు

చెక్‌పోస్టుల వద్ద నిరంతర నిఘా

కలెక్టర్ డిల్లీరావు

ప్రజాశక్తి - వన్‌టౌన్, ఇబ్రహీంపట్నం, తిరువూరు : సాధారణ ఎన్నికల నేపథ్యంలో మద్యం, డబ్బు, విలువైన వస్తువులు తదితరాల అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు చెక్‌పోస్టుల వద్ద నిరంతర నిఘా ఏర్పాటు చేసినట్లు ఎన్‌టిఆర్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.డిల్లీరావు స్పష్టం చేశారు. జిల్లా పోలీసు కమిషనర్ కాంతిరాణా టాటాతో కలిసి కలెక్టర్ డిల్లీరావు శనివారం వివిధ చెక్‌పోస్టులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రకాశం బ్యారేజీ వద్ద వాహనాల



చెక్‌పోస్టును పరిశీలిస్తున్న కలెక్టర్ డిల్లీరావు, సిపి కాంతిరాణా టాటా

తనిఖీ ప్రక్రియను పరిశీలించారు. ఇబ్రహీంపట్నం అటవీ చెక్‌పోస్టుతోపాటు తిరువూరు అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టు తదితరాలను తనిఖీ చేశారు. చెక్‌పోస్టుల వద్ద కార్యకలాపాలను పరిశీలించి.. పటిష్ట నిఘాకు అనుసరించాల్సిన వ్యూహాలపై

(మిగతా 6లో)



గన్నవరంలో జరిగిన సభలో మాట్లాడుతున్న సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శి వై.నరసింహారావు



విజయవాడ ఎంబి స్టేడియంలో జరిగిన సభలో మాట్లాడుతున్న విఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ ఛైర్మన్ సిహెచ్.బాబూరావు

భగత్‌సింగ్ స్ఫూర్తితో

డబ్బు రాజకీయాలను తరిమికొడదాం

వర్ధంతి సభల్లో నేతలు

నీతివంతమైన రాజకీయాల కోసం భగత్‌సింగ్ స్ఫూర్తితో ప్రజలు ఉద్యమించాలని, డబ్బు రాజకీయాలను తరిమికొట్టాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. పలు ప్రజా సంఘాల ఆధ్వర్యాన శనివారం అమరవీరులు, స్వాతంత్ర్య సమరయోధులు భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్ 93వ వర్ధంతి కార్యక్రలు ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల వ్యాప్తంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో నేతలు మాట్లాడుతూ మతసామరస్యాన్ని కాపాడుకోవడం, అవినీతిపై పోరాటం చేయడమే అమరవీరులకు ఇచ్చే అసలైన నివాళని పేర్కొన్నారు. దేశం కోసం అమరవీరులు ప్రాణాలు సైతం త్యాగం చేస్తే, ప్రస్తుత రాజకీయ నేతలు తమ పదవులను అడం పెట్టుకుని కోట్లాది రూపాయలు పోగేసుకుంటున్నారని విమర్శించారు. రాజకీయాలు పూర్తిగా కలుషితమయ్యాయని, ఓటు అమ్ముడుపోయే సరుకుగా తయారైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఓట్లు కొనేవారు ఉన్నంతకాలం ఇది సాగుతుందన్నారు. అందువల్ల ఓటుకు నోటు రాజకీయాలను తరిమికొట్టి నీతివంతమైన రాజకీయాల కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

(పూర్తి వివరాలు లోపలి పేజీల్లో)

మాజీ మంత్రి దేవినేని ఉమాపై కేసు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ఎన్నికల కోడ్ నిబంధనలకు విరుద్ధంగా ఎన్నికల ప్రచారం నిర్వహించిన మాజీ మంత్రి, టిడిపి నేత దేవినేని ఉమామహేశ్వరరావుపై విజయవాడ కొత్తపేట పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు. మైలవరం నియోజకవర్గ పరిధిలోని జక్కంపూడి గ్రామంలో గల జెఎన్ఎన్‌యుఆర్ఎమ్ కాలనీలో శుక్రవారం సాయంత్రం అనుమతిలేకుండా ర్యాలీ నిర్వహించినట్లు పోలీసులకు ఫిర్యాదు అందింది. ఎన్నికల రిటర్నింగ్ అధికారి అనుమతిలేకుండా ప్రచార రథానికి రంగులు వేసి టిడిపి, జనసేన పార్టీ జెండాలు కట్టిన సుమారు 300 మంది కార్యకర్తలతో సాధారణ ప్రజల రాకపోకలకు అంతరాయం కలిగిస్తూ ర్యాలీ నిర్వహించినట్లు, మరింత మందిని పోగు చేసుకుంటూ పోలీసు అవుట్ పోస్ట్ వద్ద నుండి కాలనీ గ్రౌండ్ మీదుగా ర్యాలీ నిర్వహించినట్లు ఎన్నికల పరిశీలనా సిబ్బందికి సమాచారం అందింది. దీంతో ఎంసిసి బృందం వెంటనే అక్కడికి వెళ్లేసరికి దేవినేని ఉమా వెళ్లిపోగా, ఆయన అనుచరులు అప్పుడప్పుడే ఒక్కొక్కరిగా వెళ్లిపోతున్నారు. సిబ్బంది అక్కడి వారిని ప్రశ్నించి ర్యాలీ గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ర్యాలీ ఫొటోలను, వీడియోలను సేకరించి పరిశీలించారు. దేవినేని ఉమా, ఆయన అనుచరులు ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించినట్లు నిర్ధారించుకున్నారు. అనంతరం ఎంసిసి సిబ్బంది కొత్తపేట పోలీస్‌స్టేషన్‌కు వచ్చి తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ టి.గణేష్ తెలిపారు.

తాగునీటి సమస్య లేకుండా చర్యలు : కలెక్టర్

వార్త 3లో



రంజాన్ దీక్షల వేళలు

ఇఫ్తార్ : ఆదివారం సాయంత్రం 6.33

సహర్ : సోమవారం ఉదయం 4.54

నిబంధనలను అతిక్రమించిన వారిపై కేసు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌కు (ఎన్నికల నిబంధనలకు) విరుద్ధంగా ప్రవర్తించిన వారిపై పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు. టిడిపి సానుభూతి పరులైన మడుపల్లి ఆనంద్, బొమ్ము వెంకటరమణ, చల్లా దుర్గారావు, తదితరులు టిడిపి వసంత వెంకట కృష్ణ ప్రసాద్‌కు మైలవరం టిడిపి ఎంఎల్ఎ టికెట్ ఇచ్చినందుకు ఆయన బొమ్మను పట్టుకొని నడిరోడ్డుపై క్రాకర్స్ కాల్చారు. కొండపల్లి మున్సిపాలిటీ మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ ఇన్చార్జ్ వై.శంకర్ నాయక్ ఇచ్చిన రిపోర్టు ప్రకారం ఈ మేరకు వారిపై స్థానిక ఎస్ఐ యు.పాపారావు కేసు దర్యాప్తు చేస్తున్నారు. ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నం సిఐ ఎం.సత్యనారాయణ మాట్లాడుతూ 2024 సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ముందస్తుగా అనుమతులు లేకుండా ర్యాలీలు, సభలు, సమావేశాలు నిర్వహించడం, ఇతర చట్టవిరుద్ధమైన కార్యకలాపాలు చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయని తెలిపారు.


నిబంధనలకు విరుద్ధంగా బాణసంచా కాల్చుతున్న దృశ్యం



ధ్వజస్తంభం ఊరేగింపు

ప్రజాశక్తి - కంచికచర్ల : సీతారామాంజనేయ స్వామి (రామాలయం) విగ్రహ ప్రతిష్ట మహోత్సవ సందర్భంగా కంచికచర్ల పట్టణంలో దేవతా విగ్రహాలను, ధ్వజస్తంభాన్ని ఊరేగించారు. కంచికచర్లలో రామాలయం శిథిలావస్థకు చేరటంతో దేవాదాయశాఖ, టిటిడి నిధులు, దాతల విరాళాలు రూ.5 కోట్లతో ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో రాతితో నూతనంగా దేవాలయ పునర్నిర్మించారు. ఈ నెల 28న ఆలయ ప్రతిష్ట, విగ్రహ ప్రతిష్ట, ధ్వజ శిఖర ప్రతిష్ట కార్యక్రమాలు జరగనున్నాయి. రామాలయం నుంచి ప్రారంభమైన ఊరేగింపు జుజ్జూరు రోడ్డు, గొట్టుముక్కల రోడ్డు, బంకు సెంటర్ విదుగా రామాలయం వరకు కొనసాగింది. మహిళలు కోలాటం ప్రదర్శించారు. ఊరేగింపులో పాల్గొన్న వారికి మజిగ పంపిణీ చేశారు.

విద్యార్థులకు ఎన్నికలపై అవగాహన



ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని తిరుమలగిరి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శని వారం విద్యార్థులకు త్వరలో పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలు జరగబోతున్న సందర్భంగా విద్యార్థులకు ఎన్నికలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాక్ పోలింగ్ నిర్వహించారు. 4, 5వ తరగతి విద్యార్థులు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.సిహెచ్.వెంకటేశ్వర్లు పరిశీలన అధికారిగా వ్యవహరించారు. ఉపాధ్యాయులు ప్రసాద్‌బాబు విద్యార్థులకు ఇవిఎంలు బ్యాలెట్ ఓటింగ్ గురించి అవగాహన కల్పించారు. ఈ విధంగా విద్యార్థులు తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు.

యువత భవితను చిదిమేస్తున్న డ్రగ్ మాఫియా : టిడిపి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : టిడిపి హయాంలో పెట్టుబడుల ఆకర్షణలో నెం.1 స్థానంలో ఉన్న ఎపిని జగన్ రెడ్డి గంజాయి, డ్రగ్ రవాణాలో నెం.1 స్థానానికి చేర్చాడని మాజీ మంత్రి, ఎన్టీఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు నెట్టెం రఘురాం అన్నారు. పట్టణంలో శనివారం విడుదల చేసిన పత్రిక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ విశాఖను స్టేట్ క్యాపిటల్‌గా మారుస్తానని చెప్పి డ్రగ్ క్యాపిటల్‌గా మార్చారన్నారు. వీరభద్రరావు సోదరుడు కూనం పూర్ణచంద్రరావు ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడు మండలం వైసీపీ సీనియర్ నేత, ఇతనికి విజయసాయిరెడ్డితో సన్నిహిత సంబందాలున్నాయి. విశాఖ పోర్టు కంటెయినర్‌లో మార్ఫిన్, కొకైన్, హెరాయిన్, యాంఫటేమిన్, మెస్కిలన్ వంటి భయంకర మత్తు పధార్థాలున్నాయని సీబీఐ తన నివేదికలో పేర్కొందని అన్నారు. జగన్ రెడ్డికి సంబంధం లేకుండా ఎవరైనా ఇంత స్థాయిలో డ్రగ్స్ వ్యాపారం చేసే అవకాశం ఉందా? గతంలో నిమ్మగడ్డ ప్రసాద్, కోనేరు ప్రసాద్ లాంటి వారితో వైసిపి చేయించిన అక్రమాలు తెలియనిదెవరికి ? అని ప్రశ్నించారు.

'మేము సిద్ధం - మా బూత్ సిద్ధం'

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని బూదవాడ, జయంతిపురం గ్రామాల్లో శనివారం మేము సిద్ధం మా బూత్ సిద్ధం కార్యక్రమం నిర్వహించారు. బుధవారం గ్రామంలో 25, 26, 27, 28, బూత్ సభ్యులతో సమావేశం నిర్వహించారు. జయంతి పురం గ్రామంలో 82, 83, బూత్ సభ్యులతో సమావేశం నిర్వహించారు. **గంపలగూడెం:** మండలంలోని అమ్మిరెడ్డి గూడెంలో మేము సిద్ధం మా బూత్ సిద్ధం కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆ గ్రామ సర్పంచ్ బజ్జూరి చంద్రశేఖర్ తెలిపారు. జరగనున్న ఎన్నికల ప్రచారంలో భాగంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. వైసీపీ నుండి ఎంపీ అభ్యర్థి కేసినేని శ్రీనివాస్, ఎమ్మెల్యే అభ్యర్థి నల్లగట్ల స్వామి దాసులను గెలిపించాలని కోరారు. మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ నల్లగట్ల సుధారాణి పాల్గొని అభ్యర్థులను ఉద్దేశించి, మాట్లాడారు.


గంపలగూడెంలో కార్యక్రమం

వ్యవసాయ ఉత్పత్తుల ప్రదర్శన

ప్రజాశక్తి - గంపలగూడెం : ఈ నెల 23 నుండి 28 వరకు జరగనున్న నెమలి శ్రీ వేణుగోపాల స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా వ్యవసాయ ఉత్పత్తుల ప్రదర్శనను ఏర్పాటు చేస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి బి.సాయిశ్రీ తెలిపారు. వ్యవసాయ ఉత్పత్తులపై అవగాహన కల్పిస్తామన్నారు. వ్యవసాయ ఉత్పత్తుల ప్రదర్శనను రైతులంతా సందర్శించి, అవగాహన చేసుకోవాలని కోరారు.

వేణుగోపాలుడు ముస్తాబు

ప్రజాశక్తి - గంపలగూడెం : ఉమ్మడి కృష్ణాజిల్లాలో సుప్రసిద్ధ దేవాలయమైన నెమలి శ్రీ వేణుగోపాల స్వామి వారి బ్రహ్మోత్సవాలు శనివారం ప్రారంభమైన విషయం తెలిసిందే. అందులో భాగంగా, శ్రీ స్వామివారిని పురోహిత బృందం పెండ్లి కుమారునిగా అలంకరించారు. ముందుగా శ్రీ స్వామి వారికి పంచామృతాలతో అభిషేకం అనంతరం నూతన వస్త్రాలు సమర్పించారు. ఈ కార్యక్ర

పలు గ్రామాల్లో పోలీస్ కవాతు



ప్రజాశక్తి - జగ్గయ్యపేట: మండలంలోని పలు గ్రామాల్లో పోలీసులు కవాతు నిర్వహించారు. రానున్న సార్వత్రిక ఎన్నికల సందర్భంగా విజయవాడ సిపి క్రాంతి రానా టాటా ఆదేశాల మేరకు రూరల్ డిసిపి కె.శ్రీనివాసరావు, నందిగామ ఎసిపి డాక్టర్ రవి కిరణ్ సారథ్యంలో జగ్గయ్యపేట సిఐ ఎం.జానకిరామ్ పర్యవేక్షణలో కవాతు నిర్వహించారు. మండలంలోని తక్కెళ్ళపాడు, బలుసుపాడు గ్రామాలలో సాయుధ బలగాలు, సర్కిల్ పరిధిలోని సిఐ ఎం.జానకిరామ్, చిల్లకల్లు ఎస్ఐ వి.సతీష్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బందితో ఎలక్షన్‌లో స్వచ్ఛందంగా ఓటు వినియోగించుకునేందుకు ప్రజల్లో ధైర్యాన్ని నింపేందుకు పోలీసు కవాతు ప్రధాన వీధుల్లో నిర్వహించారు.

భగత్‌సింగ్ స్ఫూర్తితో డబ్బు రాజకీయాలను తరిమికొట్టాలి


ఇబ్రహీంపట్నం


వన్‌టౌన్‌లో


జగ్గయ్యపేట


తిరువూరు


విస్సన్నపేట :

అతి చిన్న వయసులోనే దేశం కోసం పోరాడి విప్లవ వీరుడుగా చరిత్రలో నిలిచిన భగత్ సింగ్ 93వ వర్ధంతిని శనివారం పలుచోట్ల ఘనంగా నిర్వహించారు. ఆయా ప్రాంతాల్లో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో భగత్ సింగ్ చిత్రపటాలకు నివాళులర్పించారు. పలువురు నాయకులు ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

ప్రజాశక్తి - అజిత్ సింగ్ నగర్ : విజయవాడసెంట్రల్ సిటీ అజిత్ సింగ్ నగర్ మాకినేనిబసవ పున్నమయ్య స్టేడియంలో మాజీ స్టాడింగ్ కమిటీ చైర్మన్ సిహెచ్.బాబురావు పాల్గొని భగత్ సింగ్ పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం మార్నింగ్ వాకింగ్‌కి వచ్చిన స్థానిక ప్రజలతో మమేకమై ప్రతి ఒక్కరూ సిపిఎంకు మద్దతు తెలపాలన్నారు. 62 డివిజన్ ఎవిఎస్ రోడ్డు వద్ద డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ 93వ వర్ధంతి నిర్వహించారు. యువత భగత్ సింగ్ చిత్రపటానికి పూలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి యన్ నాగేశ్వరరావు మాట్లాడారు. నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలకు లౌకిక తత్వాన్ని దెబ్బతీస్తూ మత ఉన్మాదాన్ని ముందుకు తీసుకు వస్తున్న విధానాలను వ్యతిరేకించాలని కార్పొరేట్లకు మద్దతుగా పనిచేస్తూ వారి ప్రయోజనాలను కాపాడుటకై ప్రజలనుదేశాన్ని తాకట్టు పెడుతున్న మోడీ బిజెపి విధానాలను వ్యతిరేకిస్తూ రాబోవు ఎన్నికల్లో యువత భగత్ సింగ్ ఆశయాలకు అనుగుణంగా మత ఉన్మాదుల నుండి దేశాన్ని కాపాడుకునేందుకు ముందుకు వచ్చి లౌకిక శక్తులను బలపరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సెంట్రల్ సిటీ కార్యదర్శి బి.రమణారావు డివైఎఫ్ఐ నాయకులు టినాగరాజు నజీముద్దీన్ ఎమ్‌డి.అక్బర్, లక్ష్మణరావు, నాగ శ్రీనివాస్, చందు, తదితరులు పాల్గొన్నారు. **ఇబ్రహీంపట్నం :** భగత్ సింగ్ 93 వ వర్ధంతి సభ కార్యక్రమం కొండపల్లి పారిశ్రామిక వాడలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు కార్యదర్శి యం మహేష్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిఐటియు హెచ్ పిసిఎల్ ఆయిల్ డ్రైవర్స్ యూనియన్ సిఐటియు ప్రెసిడెంట్ ఎస్.సుందరరావు, తదితరులు పాల్గొన్నారు. **జగ్గయ్యపేట :**ఎస్ఎఫ్ఐ జగ్గయ్యపేట మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం భగత్‌సింగ్, రాజ్‌గురు, సుకుదేవ్‌ల 93వ వర్ధంతి కార్యక్రమం పట్టణంలోని బలుసుపాడు రోడ్డులో గల అంబేద్కర్ ఎస్టి గురుకులంలో నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ నాయకులు, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ నివాళులు అర్పించారు. షేర్ మహమ్మద్ పేట గ్రామంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో భగత్ సింగ్ చిత్ర పటానికి సీనియర్ నాయకులు కాకనబోయిన లింగారావు, సోమోజు నాగమణి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. గౌస్మియా చికెన్ సెంటర్ వద్ద చలివేంద్రాన్ని ప్రారంభించారు. ప్రజా సంఘాల నాయకులు షేక్ గౌస్ మియా, దంతాల వెంకటేశ్వర్లు, సాహెబ్ పాల్గొన్నారు. **మైలవరం :** ఎపియుడబ్ల్యుజె మైలవరం శాఖ ఆధ్వర్యంలో డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని మైలవరం తహశీల్దార్ రాజేశ్వరరావు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎపియుడబ్ల్యుజె రాష్ట్ర కమిటీ సభ్యులు, ఎన్టీఆర్ జిల్లా కన్వీనర్ యు.వెంకట్రావు, ఉమ్మడి కృష్ణాజిల్లా ఎలక్ట్రానిక్ మీడియా ఉపాధ్యక్షులు చండీ నాగ ప్రసాద్, కార్యవర్గ సభ్యులు పి.శ్రీనివాస్ సీనియర్ పాత్రికేయులు పాల్గొన్నారు. **విస్సన్నపేట :** సర్దార్ భగత్‌సింగ్ రాజ్ గురు సుఖదేవ్‌కు 93వ వర్ధంతి సందర్భంగా విస్సన్నపేట ప్రజా సంఘాలు స్థానిక విస్సన్నపేట అంబేద్కర్ సర్కిల్‌లో సిఐటియు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో ఘన నివాళులర్పించారు. సిఐటియు మండల అధ్యక్షులు ఆకుల శ్రీనివాసరావు రైతు సంఘం నాయకులు పులిబళ్ల ఏడుకొండలు గద్దల రామకష్ణ నక్క చిట్టిబాబు మర్రి బోయిన అప్పారావు పాల్గొన్నారు. **వన్‌టౌన్ :** స్వాతంత్ర పోరాట వీరులు, భరతమాత ముద్దుబిడ్డలు భగత్‌సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ దేవ్ 93వ వర్ధంతి సందర్భంగా విజయవాడ పశ్చిమ నగర్ సిఐటియు, ఐద్వా, డివైఎఫ్ఐ కమిటీ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం మోటూరి హనుమంతరావు శ్రామిక భవన్ నుండి కాగడాల ప్రదర్శన నేరుబొమ్మ సెంటర్ వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు ఉపాధ్యక్షులు కార్పొరేటర్ బి.సత్యబాబు మాటాడారు. 50వ డివిజన్ నగర కార్యదర్శి జి ఆదిలక్ష్మి, ఉష , సిఐటియు నగర అధ్యక్షులు జి. వెంకట్రావు, సిఐటియు నాయకులు పాల్గొన్నారు. 50వ డివిజన్ రాఘవరెడ్డి రోడ్‌లో స్వాతంత్ర సమరయోధులు భగత్‌సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ 93వ వర్ధంతి ఘనంగా నివాళులర్పించారు. మజ్జిగ పంపిణీ భగత్సింగ్ ఆటో వర్కర్స్ యూనియన్ చలివేంద్రం ద్వారా పంపిణీ చేశారు. అభ్యుదయ వాది, కాజా ఖాన్ భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేశారు. 50డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు, ఐద్వా నగర కార్యదర్శి జి ఆదిలక్ష్మి మాజీ కార్పొరేటర్, సిఐటియు నాయకులు బి.సూర్యనారాయణ, 50వ డివిజన్ అధ్యక్షురాలు కె.వరలక్ష్మి, ఎం.దుర్గా. స్థానిక పెద్దలు, జి.సుబ్బారెడ్డి, యువజన నాయకులు కె.దుర్గారావు తదితరులు పాల్గొన్నారు. **తిరువూరు :** దేశం కోసం చిన్న వయసులోనే ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్ వర్ధంతిని డివైఎఫ్ఐ, సిఐటియు ఆధ్వర్యంలో తిరువూరులో జరిగింది. శ్రీవాహినీ ఇంజినీరింగ్ కళాశాలలో అధ్యాపకులు మోజేష్, బోసుబొమ్మ అటోస్టాండ్ సెంటర్‌లో సిఐటియు సీనియర్ నాయకులు ఎస్వి.భద్రం, భగత్‌సింగ్ చిత్రపటాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. సిఐటియు మండల కార్యదర్శి డి.వెంకటేశ్వరరావు ఆకుల రవి డివైఎఫ్ఐ నాయకులు చెరుకు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. ఎర్రమాడులో సిపిఎం మండల కార్యదర్శి సాంబార్ వెంకటేశ్వర్లు నాయకులు తాటికొండ వెంకటేశ్వర్లు, అమరవీరులకు నివాళులర్పించారు. లక్ష్మీపురం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, గానుగపాడు జిల్లా పరిషత్ ఉన్న పాఠశాలలోనివాళు లర్పించారు. **నందిగామ :** నందిగామ పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో పాత్రికేయ కుటుంబీకులుగా, దేశ స్వాతంత్ర్య పోరాట యోధులుగా చరిత్ర పుటల్లో స్థానం పొంది సమాజంలో ప్రస్తుత జర్నలిస్టులకు స్ఫూర్తి ప్రదాతగా నిలిచిన భగత్ సింగ్ వర్ధంతి సంధర్భంగా ఐజేయూ, ఏపీయూడబ్ల్యూజే పిలుపు మేరకు జర్నలిస్టుల దేశవ్యాప్త కోరికల దినం కార్యక్రమాన్ని నిర్వహించింది.

సిలికానాంధ్ర ఆలోచనలు అభినందనీయం



మాట్లాడుతున్న ఆచార్య జి.జ్ఞానమణి

● కెయూ ఉపకులపతి ఆచార్య జి. జ్ఞానమణి

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : అమెరికాలోని సిలికానాంధ్ర విశ్వవిద్యాలయ ఆలోచనలు, అవిష్కరణలు విద్యార్థి లోకానికి ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య జి జ్ఞానమణి పేర్కొన్నారు. శనివారం సిలికానాంధ్ర విశ్వవిద్యాలయం 'జనరేటివ్ ఏఐ తో విప్లవాత్మక మార్పులు – వెక్టర్ డేటాబేస్ పాత్ర ' అనే అంశం పై నిర్వహించిన వెబినార్‌లో ప్రారంభోపన్యాసం చేశారు.తెలుగు రాష్ట్రాలలో ప్రభావం కోల్పోతున్న మాతభాష కు అమెరికాలో ఆదరణ పొందేలా కషి చేయడం గర్వించదగ్గ పరిణామం అన్నారు. సిలికానాంధ్ర విశ్వవిద్యాలయంతో అవగాహన ఒప్పందం చేసుకోవడం జరిగిన తరువాత తొలి అంకం ఈ వెబినార్ అని పేర్కొన్నారు. ఒక కొత్త పదాన్ని కనుగొని వెక్టార్ డేటాబేస్ ద్వారా అభివద్ధి చేయడం కొత్త పరిణామం అన్నారు. సిలికానాంధ్ర విశ్వవిద్యాలయం చీఫ్ అకాడమిక్ ఆఫీసర్ రాజు చామర్తి మాట్లాడుతూ ఎటువంటి లాభాపేక్ష లేకుండా తమ విశ్వవిద్యాలయం విద్యార్థులకు తగు రీతిలో సేవలు అందిస్తుందన్నారు. ముఖ్యంగా భారత దేశం నుండి సంప్రదిస్తున్న కంప్యూటర్ సైన్స్ విభాగం విద్యార్థులకు ప్రత్యేక ఆసక్తితో తోడ్పాటును అందిస్తు న్నామని చెప్పారు. ఈ వెబినార్ లో రిజిస్ట్రార్ ఆచార్య కె శోభన్ బాబు, ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ కుమారీ, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాంబాబు, సిలికానాంధ్ర కంప్యూటర్ సైన్స్ విభాగం డీన్ డా ఎన్ వెంకట్ గుడివాడ తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుంచి రెండురోజులకొకసారి నీటి సరఫరా : కమిషనర్

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : మచిలీపట్నం నగరంలో ఈ నెల 25 తేదీ నుండి రెండురోజులకు ఒకసారి తాగునీరు సరఫరా చేస్తామని నగర కమిషనర్ బాపిరాజు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం రోజు విడిచి రోజు తాగునీటి సరఫరా చేస్తున్నామన్నారు. తరకటూరు సమ్మర్ స్టోరేజ్ టాంకులో నీటి నిలువ చాలా తక్కువగా ఉన్నందున ప్రజలకు తాగునీటి సరఫరాలో పూర్తిగా అంతరాయం ఏర్పడకుండా ఉండేందుకుగాను, ప్రస్తుతం రోజు విడిచి రోజు నీటి సరఫరాకు బదులుగా, రెండు రోజులకు ఒకసారి నీటి సరఫరా చేస్తామన్నారు.

ఎన్నికల నియమావళి పాటించాలి : ఆర్‌డిఒ

ప్రజాశక్తి-ఉయ్యూరు : ఎన్నికలకోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో అందరూ ఎన్నికల నియమావళి తప్పక పాటించాలని ఉయ్యూరు ఆర్డీవో, నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి డి రాజు అన్నారు. కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులు వారి ప్రచార రథాలను ముందుగా ఎన్నికల అధికారి దగ్గర నమోదు చేసుకోవాలని, ప్రచారం ఉదయం 6 నుంచి రాత్రి 10 గంటలవరకు మాత్రమే నిర్వహించాలన్నారు. ఎన్నికల నియమాలు ఉల్లంఘించే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పబ్లిక్ స్థలాల్లో పార్టీల హోర్డింగులు, బ్యానర్లు ఏర్పాటు చేయ కూడదని నివాసాలు కార్యాలయాలవద్ద జెండాలు ఏర్పాటు చేసుకునేవారు అనుమతి తీసుకోవాలన్నారు. ప్ర భుత్వ ఉద్యోగులు, వలంటీర్లు ఎన్నికల ప్రచారంలో పాల్గొన కూడదని, రాజకీయ పార్టీ ల నాయకుల సమావేశానికి హాజరుకాకూడదన్నారు. ఉయ్యూరు తహసీల్దార్ గురు మూర్తిరెడ్డి తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీవో డి రాజు



కవాతు నిర్వహిస్తున్న కేంద్ర బలగాలు

కేంద్ర బలగాల కవాతు

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి ఐపీఎస్ ఆదేశాల మేరకు బందరు సబ్ డివిజన్ , మచిలీపట్నం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోగల కోన, పల్లె తుమ్మల పాలెం, పోలాటితిప్ప గ్రామాలలో బందరు డి.ఎస్.పి మహమ్మద్ అబ్దుల్ సుభాన్ పర్యవేక్షణలో కేంద్ర సాయుధ బలగాల ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ కొనసాగించారు. ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు–2024 ను నిర్వహించడమే లక్ష్యంగా ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా ప్రశాంత వాతావరణం కల్పించడమే పోలీసు ధ్యేయమని ప్రజల్లో భరోసా కల్పించారు. నిష్పక్షపాత పారదర్శకమైన ఎన్నికల నిర్వహించడానికి ప్రజలందరూ సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ నాగేంద్ర ప్రసాద్, రూరల్ ఎస్ఐ లు చాణక్యపద్మ సిబ్బంది పాల్గొన్నారు.

పిచ్చిమొక్కల తొలగింపు

ప్రజాశక్తి-మోపిదేవి : మోపిదేవి గ్రామ పంచాయతీ పరిధిలోని బోడగుంట గ్రామానికి చెందిన శ్మశాన వాటికలో పిచ్చి మొక్కలు, ముళ్ళ కంపలను దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కొక్కిలిగడ్డ వీర వెంకటేశ్వరరావు సహకారంతో తొలగించారు. వెంకటాపురం పంచాయతీ పరిధిలోని మరుగొయ్యి, బోడగుంట గ్రామస్తులు సంయుక్తంగా బోడగుంటలోని స్మశాన వాటికను వినియోగించు కుంటుంటారు. ఈ స్మశాన వాటికలో ముళ్ళ కంపలు, పిచ్చి మొక్కలు ఏపుగ పెరిగిన విషయాన్ని వీర వెంకటేశ్వరరావు దష్టికి గ్రామస్తులు తీసుకెళ్లగా స్పందించిన ఆయన కలుపు మందును పిచికారి చేయించి, మొక్కలను తొలగించారు. వెంకటాపురం పంచాయతీ ఉప సర్పంచ్ కొక్కిలిగడ్డ వరుణ్, బోడగుంట ప్రముఖులు తేళ్ళ బాబు, మాజీ ఎంపీటీసీ సభ్యులు కొమ్ము జయరావు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు కొమ్ము ప్రసాద్, కొక్కిలిగడ్డ చిన్నబాబు, తేళ్ళ అబ్రహం, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



సిసి కెమెరాలు అందజేత

ప్రజాశక్తి-కంకిపాడు : మండలంలోని ఈడుపుగల్లు గ్రామంలోని మసీద్‌కు తుమ్మలపల్లి పరమేశ్వరరావు చారిటబుల్ ట్రస్ట్ తరపున చైర్మన్ తుమ్మలపల్లి హరికృష్ణ సీసీ కెమెరాలు శనివారం అందించారు. ఈ కార్యక్రమంలో ఏనుగ జయ ప్రకాష్ ,మసీద్ ప్రెసిడెంట్ షేక్ కరీముల్లా , సెక్రటరీ షేక్ గూడు సాహెబ్ , ట్రెజరర్ షేక్ బాషా , షేక్ అల్లా నబీ , షేక్ మాభు శుభాని, షేక్ మస్తాన్ వలీ తదితరులు పాల్గొన్నారు.



తాగునీటి సమస్య లేకుండా చర్యలు : కలెక్టర్



మాట్లాడుతున్న కలెక్టర్ పి.రాజాబాబు

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : వేసవిలో జిల్లాలో గ్రామాల్లో తాగునీటి సమస్య ఏర్పడకుండా అన్ని చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. ఎస్. జవహర్ రెడ్డి శనివారం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి తాగునీటి సరఫరా, భూగర్భ జలాలు, ఉపాధి హామీ అంశాలపై సమీక్షించారు. స్థానిక క్యాంపు కార్యాలయం (కలెక్టర్ బంగ్లా)నుండి జిల్లా కలెక్టర్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వీసీలో పాల్గొన్నారు. ఉపాధి హామీ పథకం కింద జిల్లా ప్రగతి కలెక్టర్ సిఎస్‌కు వివరించారు. అనంతరం కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ వాటర్ కన్జర్వేషన్, చెరువుల పునరుద్ధరణ పనులపై దష్టి పెట్టాలన్నారు. అమత్ సరోవర్ పథకం అమలు, ఫామ్ పాండ్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. వేసవిలో జిల్లాలో గ్రామాల్లో తాగునీటి సమస్య ఏర్పడకుండా అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. తాగునీటి పథకాలన్నీ సక్రమంగా పనిచేసేలా చూడాలని అవసరమైన ఫిల్టర్ బెడ్లు మరమ్మత్తులు చేపట్టాలన్నారు. జిల్లాలో ఫిబ్రవరిలో చెరువులు నీటితో నింపినట్లు, ప్రస్తుతం తాగునీటి నీటిమట్టాలు నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.వీడియో కాన్ఫరెన్స్ లో డ్వామా పీడీ జీవి సూర్య నారాయణ, జిల్లా ఆర్డబ్ల్యూఎస్ అధికారి టి. శివ ప్రసాద్ పాల్గొన్నారు.



దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : ఈనెల 20 న బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల లో డిప్లొమా చదువుతున్న దళిత విద్యార్థి బొనిగల నవదీప్‌పై విచక్షణారహితంగా కర్రలతో కొట్టి తీవ్రంగా గాయపరచిన డ్రాయింగ్ టీచర్ కొత్తమాసు బాలాజీ, బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని గుడ్లవల్లేరు మండల దళిత ఐక్య వేదిక, అంబేద్కర్ ఇండియా మిషన్ నాయకులు కోరారు. ఈ మేరకు శనివారం మండల తాసిల్దార్ అనిల్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. నిందితుడు కొత్తమాసు బాలాజీ ని వెంటనే అరెస్టుచేసి, కఠినంగా శిక్షించాలని, బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యంపై పైనా కఠిన చర్యలు చేపట్టాలని, బాధితుడు బొనిగల నవదీప్ కు వైద్య సహాయం, రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దళిత ఐక్య వేదిక, అంబేద్కర్ ఇండియా మిషన్ గుడ్లవల్లేరు మండల నాయకులు పెయ్యల సురేష్ బాబు భేతాళ దేవ సహాయం, గురజ రాంబాబు, కంచర్ల ప్రకాష్, పాగోలు ఏడుకొండలు, వనాబత్తిన శ్రీనివాస్, పులి ప్రశాంత్ పాల్గొన్నారు.

ములకలమ్మ చెరువులో అక్రమ తవ్వకాలపై ఫిర్యాదు



ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం మండలం వీరపనేనిగూడెం గ్రామంలో ఉన్న ములకలమ్మ చెరువులోని మట్టి అక్రమ తవ్వకాలపై చర్యలు తీసుకోవాలని ఆ గ్రామస్తులు శనివారం తాసిల్దార్ పవన్ కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. అక్రమ మట్టి తవ్వకాలను అడ్డుకోవాలని కోరారు. గ్రామ సంపదను తరలించివేసి సొమ్ము చేసుకుంటున్న నాయకులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చెరువులో పెద్ద పెద్ద గోతులు పెట్టారని,ఈ గోతులలో పశువులు పడి చనిపోయే ప్రమాదం ఏర్పడిందని, కాబట్టి వెంటనే అధికారులు చర్యలు తీసుకుని అక్రమ తవ్వకాలు నిలిపి వేయించాలని విన్నవించారు. ఈ ఫిర్యాదు ప్రతులను జిల్లా కలెక్టరుకు, గుడివాడ ఆర్డీవోకు పంపుతున్నట్లు గ్రామస్తులు తెలిపారు. గ్రామంలోని ప్రజలు సంతకాలతో కూడిన వినతిపత్రాన్ని తాసిల్దార్ కు, పంచాయతీ కార్యదర్శి బాపూజీకి అందజేశారు. టిడిపి నాయకుడు ఆరుమల్ల కష్టారెడ్డి,గ్రామ టిడిపి అధ్యక్షుడు కొండేటి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ బూత్‌ల పరిశీలన

ప్రజాశక్తి- కోడూరు : కోడూరు మండల పరిషత్ అభివద్ధి అధికారి ఆర్ శ్రీనివాసరావు శనివారం కోడూరు మండలంలోని పలు గ్రామాల్లో ఉన్న పోలింగ్ బూత్ల వద్ద సౌకర్యాలను పరిశీలించారు. ఎన్నికలు తరుణం సమీపిస్తున్న మండలంలోని హంసలదీవి, పాలకాయ తిప్ప, ఉల్లిపాలెం, కోడూరు గ్రామాల్లోని పోలింగ్ బూత్ లను పరిశీలించి ఓటర్లకు టాయిలెట్లు, మంచినీటి వసతి, ఉన్నాయో లేవోనని పరిశీలించారు. అదేవిధంగా ఎన్నికల నిబంధనలు అమలులో ఉన్నందున గ్రామాల్లో ఎక్కడైనా రాజకీయ నాయకుల బ్యానర్లు, పోస్టర్లు ఉన్నాయేమో పరిశీలించారు. ఎన్నికల నియమావళిని పంచాయతీ కార్యదర్శులు తప్పనిసరిగా అమలు చేయాలని సూచించారు.



బూత్‌లు పరిశీలిస్తున్న దృశ్యం

క్షయ నివారణపై అవగాహన



ప్రజాశక్తి - వన్‌టౌన్ : ప్రపంచ క్షయ నివారణ దినోత్సవం పురస్కరించుకుని శనివారం పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని కొత్తపేట షేక్ రాజు సోహెల్ ప్రసూతి వైద్యశాల (మినీ జనరల్)లో పిహెచ్‌సి పరిధిలో ఆసుపత్రి సూపరింటెండె, డాక్టర్లు, స్థానిక అర్బన్ హెల్త్ సెంటర్‌లోని కొత్తపేటలో క్షయ నివారణ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్లు ఏ శివాజీ రావు ఆధ్వర్యంలో స్థానిక ప్రజలకు క్షయ వ్యాధిపై అవగాహన కల్పించారు. ఇందులో ముఖ్యంగా క్షయ వ్యాధికి దాని చికిత్స, పరీక్షలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు సమావేశానికి వచ్చిన ప్రజలకు వివరించారు. క్షయ వ్యాధిని అంతమొందించాడానికి భారతదేశం 2025 కల్లా క్షయ రహిత భారత దేశం అనే లక్ష్యాన్ని నిర్దేశించుకున్నదని వైద్యులు ప్రకటించారు. క్షయ వ్యాధి పీడితులకు పూర్తికాలం చికిత్సతో పాటు పౌష్టికాహారం తప్పనిసరిగా తీసుకోవాలని తెలిపారు. దగ్గు, జ్వరం, వంటి లక్షణాలు ఉంటే దగ్గరలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రలతో (ఉచితంగా) తెమడ పరీక్షలు చేయించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆసుపత్రి డాక్టర్లు, సిబ్బంది, క్షయవ్యాధి విభాగంలోని సిబ్బంది, భవ్య ప్రోజెక్టు, జీత్ ప్రోజెక్టు సిబ్బంది పాల్గొన్నారు.

పశ్చిమ సీటు కేటాయించాలి : మహేష్



మాట్లాడుతున్న పోతిన మహేష్

ప్రజాశక్తి - వన్‌టౌన్ : రాబోయే ఎన్నికల్లో పశ్చిమ నియోజకవర్గం నుండి పోటీలో ఉండాలని ఆశపడుతున్నానని, తనకు పోటీచేసే అర్హత కూడా ఉందని విజయవాడ పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జి పోతిన వెంకట మహేష్ అన్నారు. శనివారం జనసేన పశ్చిమ నియోజకవర్గ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ అధ్యక్షులు పవన్‌కల్యాణ్ పూర్తి నమ్మకం ఉన్నాయని చెప్పారు. తాను ఎక్కడి నుండో ఎన్నికల కోసం ఊడిపడ్డ నాయకుడిని కాదని, న్యాయం, ధర్మం తనవైపే ఉందని పేర్కొన్నారు. పార్టీ తరుపున ప్రజల కోసం నిలబడి సేవ చేయాలనే ఉద్దేశంతో పశ్చిమ నియోజకవర్గ అసెంబ్లీ సీటు అడుగుతున్నానని అన్నారు. 2019 ఎన్నికల్లో గెలవకపోయినా ప్రజల తరుపున, వారి సమస్యలపైనా అలుపెరుగని పోరాటం చేశానని అన్నారు. కరోనాలోనూ సేవలందించామని, ఎదుటి వ్యక్తి ఎంతటివారైనా పార్టీ తరుపున ఎదుర్కొన్నానని పేర్కొన్నారు. కార్యకర్తలను జైల్లో పెట్టినా అండగా నిలబడ్డానని వివరించారు. పశ్చిమలో వెల్లంపల్లి శ్రీనివాస్‌ను ప్రశ్నించిన నాగబాబును అరెస్టు చేస్తే బయటకు తీసుకొచ్చింది కూడా తానేనని చెప్పారు. **జగ్గయ్యపేట :** జనసేన, టిడిపి, బిజెపి పొత్తులో భాగంగా విజయవాడ పశ్చిమ సీటు ఉమ్మడి అభ్యర్థిగా జనసేన పశ్చిమ ఇంచార్జి, విజయవాడ నగర అధ్యక్షులు పోతిన వెంకట మహేష్‌కి కేటాయించాలని ఈ విషయం మీద జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సానుకూలంగా స్పందిస్తారని జిల్లా సంయుక్త కార్యదర్శి ఈమని కిషోర్ కుమార్ కోరారు. శనివారం పట్టణంలోని జగ్గయ్యపేట నియోజకవర్గ జనసేన పార్టీ కార్యలయంలో జనసైనికులతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఈమని కిషోర్ కుమార్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు గోవింద్, బాబులు, త్రిశాంత్, హరివంశీ, హరీష్, సాయి, నాగ, అరవింద్, అఖిల్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

రంజాన్ మాసం అందరికీ స్ఫూర్తి : ఆసిఫ్



ప్రజాశక్తి - వన్‌టౌన్ : మానవ జీవనం ఎలా ఉండాలనే అంశాలను రంజాన్ మాసం వివరిస్తూ స్ఫూర్తినిస్తుందని వైఎస్‌సిపి పశ్చిమ నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి షేక్ ఆసిఫ్ అన్నారు. రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని శనివారం వించిపేట షాహీమసీదు ప్రాంగణంలో స్థానిక కార్పొరేటర్ అర్షద్ ఆధ్వర్యంలో జరిగిన ఇఫ్తార్ కార్యక్రమంలో ఆయన ఆసిఫ్ పాల్గొన్నారు. పలువురు ముస్లిం కార్పొరేటర్లు, ప్రముఖులతో కలిసి ఇఫ్తార్‌ను స్వీకరించారు. ముస్లింల అభ్యున్నతిని దెబ్బతీసేందుకు టీడీపీ, జనసేనలు బీజేపీతో కూటమిగా కలిసి కుట్రలు చేస్తున్నాయన్నారు. టిడిపి కూటమని రాష్ట్రం నుంచి తరిమికొట్టాలని సూచించారు. రానున్న ఎన్నికల్లో ముస్లిం మైనార్టీల అభ్యున్నతికి అండగా నిలిచే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వక్ఫ్‌బోర్డు ఛైర్మన్ గౌస్‌మొహిద్దీన్, 41వ డివిజన్ కార్పొరేటర్ ఇర్ఫాన్, పార్టీ మైనార్టీ సెల్ నగర అధ్యక్షులు నాహిద్,అబ్దుల్ వహాబ్, బాజి బాబా అంజుమన్ కార్యదర్శి బషీర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

దుర్గమ్మను దర్శించుకున్న జడ్జిలు

ప్రజాశక్తి, వన్ టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి దుర్గమ్మ దర్శనానికి పాట్నా హై కోర్ట్ న్యాయమూర్తి జస్టిస్ జి. అనుపమ చక్రవర్తి దంపతులు శనివారం ఆలయానికి విచ్చేయగా కార్యనిర్వాహణాధికారి కె ఎస్ రామరావు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, శ్రీ అమ్మవారి దర్శనం కల్పిం చారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎస్.వెంకటనారాయణ భట్టి కుటుంబసభ్యులు అమ్మవారి ఆలయానికి విచ్చేశారు. అనంతరం వీరికి ఆలయ వేదపండితులు వేదాశీర్వచనం చేయగా, ఆలయ కార్యనిర్వాహణాధికారి ప్రసాదములు, శేషవస్త్రము, చిత్రపటం అందజేసినారు.అనంతరం వీరు శ్రీ మల్లేశ్వర స్వామి వారి ఆలయంలో దర్శనం చేసుకున్నారు.

మాతృభాష పరిరక్షణ అందరి బాధ్యత


మాట్లాడుతున్న రామకృష్ణ

ప్రజాశక్తి - వన్‌టౌన్ : మాతృభాషా పరిరక్షణ అందరి బాధ్యత అని మారిస్ స్టెల్లా కళాశాల సంస్కృత విభాగాధిపతి డాక్టర్ దూళిపాళ రామకృష్ణ అన్నారు. వన్‌టౌన్ కొత్తపేటలోని కాకరపర్తి భావనారాయణ కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో 'మాతృభాషా పరిరక్షణ' అంశంపై శనివారం సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యవక్తగా హాజరైన డాక్టర్ దూళిపాళ రామకృష్ణ మాట్లాడుతూ దక్షిణ భారతదేశంలో అత్యధికంగా మాట్లాడే భాష తెలుగేనన్నారు. తమిళనాట సైతం తెలుగువారు అత్యధికంగా ఉన్నారని వివరించారు. తెలుగువారు తమ జీవన విధానం కోసం భాషను వదులుకుంటున్నారని అది సరైనది కాదని చెప్పారు. ఎక్కడ ఉన్నా భాషను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. సభకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీ నారాయణరావు మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధి అవకాశాల కోసం ఆంగ్లంపై పట్టు సాధించినా మాతృభాషను నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రామకృష్ణ, తెలుగు విభాగాధిపతి డాక్టర్ జి.నాగరాజు, అధ్యాపకులు ఆర్.జితేంద్ర కుమార్, వెన్నపూస పవన్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.



సిపి, కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో కమిషనర్ క్రాంతి రాణా, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు శనివారం ఇబ్రహీంపట్నంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. సార్వత్రిక ఎన్నికల్లో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. సమస్యాత్మక ప్రాంతాలలో నిఘా ఏర్పాటుచేసి ఎటువంటి హింసాత్మక ఘటనలు, అవాంఛనీయ ఘటనలు కానీ చోటు చేసుకోకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తనిఖీల్లో పోలీస్ కమిషనర్ క్రాంతి రాణా, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీ రావు ఇబ్రహీంపట్నం సీఐ ముత్యాల సత్యనారాయణ, తహశీల్దార్ రాజు, ఎంపీడీవో ఉమాదేవి మున్సిపల్ అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఎల్‌బిఆర్‌సిఇ అధ్యాపకుడికి పిహెచ్‌డి



ప్రజాశక్తి - మైలవరం : స్థానిక లక్కిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ విభాగంలో పనిచేస్తున్న అధ్యాపకులు జమీర్‌కు పిహెచ్‌డిని ప్రదానం చేసినట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.అప్పారావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. విట్ ఎపి యూనివర్సిటీ అమరావతి కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ విభాగంలో హ్యూమన్ యాక్టివిటీ రేకగ్నిషన్ యూజింగ్ మొబైల్ అండ్ వేరబుల్ సెన్సార్స్ విత్ డీప్ లెర్నింగ్ టెక్నిక్స్' అనే అంశంపై చేసిన పరిశోధనకు పిహెచ్‌డిని ప్రదానం చేశారన్నారు. ఈ పరిశోధన మానవ కార్యకలాపాలు గుర్తింపు కోసం మొబైల్, సెన్సార్లను ఉపయోగించి డీప్ లెర్నింగ్ మోడల్ చేసి మానవాళి యొక్క ఆరోగ్య విధానాలని మెరుగుపరచడానికి ఉపయోగపడుతుందన్నారు. ఈ సందర్భంగా జమీర్‌ను కళాశాల అధ్యాపకులు సిబ్బంది అభినందించారు.

విగ్రహాలకు ముసుగులు

ప్రజాశక్తి - వీరులపాడు : వెల్లంకి, కొణతాల పల్లి గ్రామాల్లో ఉన్న రాజకీయ పార్టీ నాయకుల జెండా దిమ్మెలకు, విగ్రహాలకు రెవెన్యూ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులతో కలిసి ముసుగులు వేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు రెవెన్యూ సిబ్బంది గ్రామాల్లో ఉన్న వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకుల విగ్రహాలకు, పార్టీ జెండా దిమ్మలకు ముసుగులు వేయాలని సూచించారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున రాజకీయ పార్టీల నాయకులు ఒకరిపై ఒకరు కవ్వింపు చర్యలకు పాల్పడకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా సహకరించాలన్నారు. 144 సెక్షన్ అమల్లో ఉన్నందున ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. కొంతమంది కావాలని అధికారులపై ఒక పార్టీకి వత్తాసు పలుకుతున్నారని పేర్కొనటం సమంజసం కాదని ఎన్నికల నియమ నిబంధనలకు అనుగుణంగానే అధికారులు పనిచేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ లక్ష్మీదేవి, విఆర్ఒలు పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.




సాయం చేస్తున్న సభ్యులు

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి విస్సన్నపేట : మండల పరిధిలో తాత కుంట్ల పంచాయతీ గౌరవపాలెం గ్రామానికి చెందిన షేక్ సైదా తడికల రేకుల షెడ్ అగ్నికి ఆహుతి అవటంతో వైసిపి ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం నిమిత్తం బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.20 వేలు, 25 కేజీల బియ్యం అందించామని జెడ్పిటిసి సభ్యులు భీమిరెడ్డి లోకేశ్వర రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా పరిషత్తు కృష్ణ జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ నల్లగట్ల సుధారాణి ఎంపీపీ పెళ్లి మెర్సి వనజాక్షి రాజేష్ దంపతులు మండలం జేఏసీ చైర్మన్ అనుమోలు శివ బాజీ ఇంజనీర్ మేడ శ్రీనివాసరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు కలిషా, ఎంపీటీసీ తిరుపతిరావు పాల్గొన్నారు.

'బేటీ బచావో బేటీ పడావో'పై అవగాహన

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు మండలం చౌటపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం బేటీ బచావో- బేటీ పడావో కార్యక్రమంపై తిరువూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఒ సత్యవతి అవగాహన సదస్సు శనివారం నిర్వహించారు. బాలికా విద్య, బాల్య వివాహాల నిరోధం, ఆడపిల్లలు, మహిళలపై దాడుల నివారణకు అమలులో ఉన్న కార్యక్రమాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, అంగన్‌వాడీ సూపర్ వైజర్లు, ఆశా, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

లింగాల మందుల షాపులో తనిఖీలు

ప్రజాశక్తి - వత్సవాయి : లింగాల గ్రామంలో శ్రీను మెడికల్ అండ్ ఫ్యాన్సీ షాప్‌లో ఏరియా డ్రగ్ ఇన్స్పెక్టర్ కె.సురేష్ కుమార్, పి.మల్లికార్జునరావు ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. ఫ్యాన్సీ షాపులో అనేక రకమైన మందులను స్వాధీనం చేసుకున్నారు. ఎంబిబిఎస్ డాక్టర్ల వద్ద ఉండవలసిన కొన్ని ముఖ్యమైన మందులు కూడా ఈ షాప్‌లో దొరకటం విశేషం. మెడికల్ రిఫ్రిజిరేటర్ వద్ద నుండి కొనుక్కొని ఒక ఫ్యాన్సీ షాపులో భారీ స్థాయిలో మందులను స్టోర్ చేయటం సమాచారం అందుకున్న డ్రాగన్ ఇన్స్పెక్టర్ శాంపిల్స్ సేకరించి భారి స్థాయిలో మందులను స్వాధీనం చేసుకొని కేసు దర్యాప్తు చేస్తున్నారు. తనిఖీలో భాగంగా ఏలూరు విజిలెన్స్ ఆఫీసర్ పి.మల్లికార్జున్ రావు మరి ఎన్టీఆర్ జిల్లా డ్రగ్స్ ఇన్స్పెక్టర్ కె.సురేష్‌కుమార్ 56 రకాల శాంపిల్స్‌ను సేకరించి మందులు పట్టుకున్నారు. అతనిపై కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కాకినాడ టిడిపి అభ్యర్థికి సన్మానం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : కాకినాడ సిటీ టీడీపీ అభ్యర్థిగా ఎంపికైన వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు)ను విజయవాడ హనుమంతరాయ చేపల మార్కెట్ అసోసియేషన్ నాయకులు శనివారం ఘనంగా సన్మానించారు. విజయవాడలోని ఓ హోటల్లో జరిగిన కార్యక్రమంలో కొండబాబును అసోసియేషన్ నేతలు అభినందించి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ది విజయవాడ ఫ్రెష్ మార్కెట్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు సయ్యద్ రషీద్, ప్రెసిడెంట్ సయ్యద్ గఫార్, కోశాధికారి సయ్యద్ సలీం, యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

భగత్‌సింగ్ త్యాగం స్ఫూర్తిదాయకం

- వర్ధంతి సభల్లో నేతలు



మచిలీపట్నంలో...

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : స్వాతంత్ర్య సంగ్రామ చరిత్రలో భగత్‌సింగ్‌ది ప్రత్యేక స్థానం అని, బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా అతిచిన్న వయస్సులోనే రాజీలేని పోరాటం నడిపిన చరిత్ర భగత్ సింగ్‌ది అని ఐసిఇయు జాయింట్ సెక్రటరీ టి. చంద్రపాల్ అన్నారు. భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా ఐసిఇయు ఆధ్వర్యంలో మచిలీపట్నం ఎల్ఐసి డివిజనల్ కార్యాలయం వద్ద శనివారం నిర్వహించిన కార్యక్రమం లో పలువురు యూనియన్ నాయకులు పాల్గొని మాట్లాడుతూ ఉరి తాళ్లనే ఉయ్యాల గా భావించి, 'ఇంక్విలాబ్ జిందాబాద్' అని నినదిస్తూ దేశం కోసం అమరులు అయిన భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్ ల త్యాగనిరతిని భారతదేశం ఎప్పటికి మరువదు అని అఖిల భారత బీమా ఉద్యోగుల సంఘం (ఎఐఐఇఎ) మచిలీపట్నం డివిజన్ ప్రధాన కార్యదర్శి జి.కిషోర్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా భగత్ సింగ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నేతలు జె. సుధాకర్,జి. కిషోర్ కుమార్,టి. చంద్రపాల్, వై.స్వామినాథ్, బి.హెచ్.మాధుర్, కె.నరేంద్ర పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గన్నవరం :** దేశంలో లౌకిక వాదాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకునేందుకు బిజెపికి వ్యతిరేకంగా మరో స్వాతంత్ర్య పోరాటం చేపట్టాల్సిన అవసరం ఉందని పలువురు వక్తలు స్పష్టం చేశారు. శనివారం గన్నవరంలోని సిపిఐ కార్యాలయంలో రైతు సంఘాల ఆధ్వర్యంలో భగత్ సింగ్ 93వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు రైతు సంఘ నాయకులు కాట్రగడ్డ జోషి, సూరగాని సాంబశివరావు అధ్యక్షత వహించారు. అఖిల భారత కిసాన్ సభ అధ్యక్షులు రావుల వెంకయ్య మాట్లాడుతూ..దేశంలో నరేంద్ర మోడీ ఓటమితోనే భగత్ సింగ్ ఆశయం నెరవేరుతుందన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వై. నరసింహారావు మాట్లాడుతూ ప్రాంతాల వారీగా, కులాలవారీగా, మతాల వారీగా జనాన్ని విడగొట్టి రాజకీయంగా లబ్ధి పొందడానికి పాలకులు ప్రయత్నిస్తున్నారని, డబ్బు సంపాదనే లక్ష్యంగా రాజకీయాలు ఎంచుకొని కొంతమంది దోపిడీకి పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో లౌకికవాదానికి, ప్రజాస్వామ్యానికి మోడీ తూట్లు పొడుస్తున్నాడని, దీనికి వ్యతిరేకంగా మరో స్వాతంత్ర పోరాటం జరగాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం కాగడా లతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ నాయకులు వింత సంజీవరెడ్డి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దాసరి వెంకట బాలవర్ధన్ రావు, రైతు సంఘాల నాయకులు ఎలమందా రావు, ఉమా మహేశ్వర రావు, ఆజాద్, పెద్దు వాసుదేవరావు, టివి లక్ష్మణ స్వామి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఉయ్యూరు :** భారతదేశానికి స్వాతంత్ర్యం కావాలని బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రాణాలర్పించిన భరత మాత ముద్దుబిడ్డలను గుర్తించుకోవాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బి రాజేష్ అన్నారు. ఉయ్యూరు మండలం గండిగుంట గ్రామ సచివాలయం దగ్గర గ్రామపంచాయతీ కార్మికుల ఆధ్వర్యంలో భగత్ సింగ్ 93వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శనివారం భగత్ సింగ్ చిత్రపటానికి గ్రామపంచాయతీ కార్మికుల సంఘం నాయకురాలు లక్ష్మి, రాజేష్ పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ బ్రిటిష్ ప్రభుత్వాలు తెల్లదొరలను గుండెలు చీల్చి చండాడిన అమరవీరులు భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్ చరిత్రకా రులను గుర్తు చేసుకోవడం చాలా సంతోషకరమైనదని అన్నారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చరిత్రని అవహేళన చేసి చదువుకునే విద్యార్థులకు చరిత్ర అనే సబ్జెక్టు తొలగించడం చాలా బాధాకరమైన అన్నారు. దేశ ప్రజల ఐక్యత కోసం భారతీయుల శ్రేయస్సు కోసం తమ ప్రాణాలు సైతం లెక్క చేయకుండా దేశం కోసం ప్రాణాలర్పించిన మహాను భావులను, అమరవీరుల త్యాగాలను మరచిపోకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ రంగమ్మ రాజేశ్వరి నాగమణి దానమ్మ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

అలాగే నాగళ్ళ రాజేశ్వరమ్మ జానకి రామయ్య విజ్ఞానకేంద్రం ఆధ్వర్యంలో శనివారం భగత్ సింగ్ వర్ధంతి నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రొఫెసర్ నాగళ్ళ శివప్రసాద్ భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత జాతీయోద్యమంలో పాల్గొని కేవలం 23 ఏళ్ల వయసులో ఈ దేశం కోసం ప్రాణా లర్పించిన గొప్ప దేశభక్తుడు భగత్ సింగ్ అని అన్నారు. క్షమించమని ఒక్క మాట అంటే చాలు నిన్ను విడిచిపెట్టేస్తామని అన్నారని, తన తండ్రి చెబితే దానికంటే చావడం నయమని చెప్పి దేశం కోసం ప్రాణాలర్పించిన భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌లు నిజమైన దేశభక్తులని, అటువంటి దేశభక్తుల జీవితాల గురించి తెలుసుకుని వారి స్ఫూర్తితో నేటి యువత, విద్యార్థులు పోరాటాల్లోకి రావాలన్నారు. విజ్ఞానకేంద్రం బాధ్యులు కె.శివ నాగేంద్రరావు, ఎన్. గోపాల్, పి.ఎన్.ఎం నాయకులు గిద్దలూరు కోటేశ్వరరావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-చల్లపల్లి :** స్వతంత్ర సంగ్రామ చరిత్ర లో భగత్ సింగ్ ది ప్రతేక స్థానం అని జిల్లా సిపిఎం సీనియర్ నాయకులు వాకా రామచంద్రరావు అన్నారు. స్థానిక శ్రామిక గుంటూరు బాపనయ్య భవనంలో శనివారం భగత్ సింగ్ 93 వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల పార్టీ కార్యదర్శి యద్దనపూడి మధు, సిఐటియు మండల కార్యదర్శి మహమ్మద్ కరీముల్లా, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బంటుమిల్లి : బంటుమిల్లి మండలంలో సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో భగత్ సింగ్ రాజ గురు సుఖదేవ్ వర్ధంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సిపిఎం మండల కార్యదర్శి మాజీ శివ శ్రీనివాసరావు అధ్యక్షతవహించి మాట్లాడుతూ భారత దేశ స్వతంత్రం కోసం భగత్ సింగ్ సుఖదేవ్ రాజు గురువులు అతి చిన్న వయసులోనే ప్రాణాలర్పించారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు గౌరిశెట్టి నాగేశ్వరరావు, సిపిఎం మండల కమిటీ సభ్యులు లంకదాసు అజయ్ గోష్, బొడ్డు నాగరాజు, మాజేటి పద్మ, పొదిలి వెంకన్న, నావిశెట్టి కష్ణ, కరాటే బాబు తదితరులు పాల్గొన్నారు. అలాగే రైతు సంఘం ఆధ్వర్యంలో ములపర్రు పెందుర్రు గ్రామాల్లో కొవ్వొత్తులు ర్యాలీ నిర్వహించారు. **పామర్రు :** భగత్ సింగ్ 93వ వర్ధంతి పామర్రు సిఐటియు కార్యాలయంలో నిర్వహించారు. మొదట ప్రజానాట్యమండలి కళాకా రులచే అమరవీరుల త్యాగాలను గుర్తు చేసుకొని, సీనియర్ నాయకులు జుజ్జువరం రామస్వామి భగత్ సింగ్ ఫోటోకు పూలమాలవేసి సుఖదేవ్, రాజ్ గురులకు నివాళులర్పించారు. అనంతరం కౌలు రైతుసంఘం జిల్లా నాయకులు శీలం నారాయణ మాట్లాడుతూ భగత్ సింగ్ స్ఫూర్తితో రైతు కౌలు, రైతు, కార్మిక వాడల్లో నేడు పాలకులు అనుసరిస్తున్న తీరును ప్రజలకు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు గంగాధర్, యం. విల్సన్. కే నాగ భూషణం. లక్ష్మణ. మురళి. ఆదిశేషు పాల్గొన్నారు. **పెనమలూరు :** సర్దార్ భగత్ సింగ్. సుఖదేవ్ రాజు గురుల 93వ. వర్ధంతి సందర్భంగా తాడిగడప మున్సిపాలిటీలో యలమల కుదురు భగత్ సింగ్ నగర్‌లో ఉన్న భగత్ సింగ్. విగ్రహానికి డివైఎఫ్ఐ యువజన సంఘం తాడిగడప పట్టణ నాయకులు. పి క్రాంతి పూలమాలవేసి నివాళులర్పించారు. పెనమలూరు మండలం సిఐటియు యూనియన్ కార్యదర్శి. ఉప్పాడ త్రిమూర్తులు, విశ్వపతి నాగేశ్వరరావు, మౌలాలి బాజీ, ఎస్కే కాసిం, ఎస్కే సిద్దయ్య, ఎస్కే మస్తాన్, దానయ్య, శ్రీరాములు, తులసీ రామ్, అశోక్ కుమార్, అబ్దుల్ ఇలియాస్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి - గుడివాడ :** గుడివాడ స్థానిక సుందరయ్య భవన్లో భగత్ సింగ్ 93వ వర్ధంతి శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి కష్ణాజిల్లా రైతు సంఘ కార్యదర్శి గౌరీశెట్టి నాగేశ్వరావు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ సి పి రెడ్డి, రైతు సంఘం నాయకులు నీలం మురళీకష్ణ రెడ్డి , తెలుగు రైతు సంఘం నాయకుడు చల్లగుళ్ళ సుబ్రహ్మణ్యం, పి వీరమ్మ, ప్రభుదాసు, అవిరినేని వెంకటే శ్వర్లు, ఎస్ఎఫ్ఐ నాయకుడు సమీర్ , పి రజిని, బి అరుణ, సొంటి ఉమామహేశ్వరరావు, కోటేశ్వరరావు పాల్గొన్నారు. అలాగే గుడివాడ పట్టణంలో ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు (ఏ కే టి పి) హైస్కూల్‌లో భగత్‌సింగ్ వర్ధంతి నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎస్ సమరం, ఏకేటిపి ఇంచార్జ్ మ్యాథ్స్ టీచర్ శివాని, గుడివాడ పట్టణ ఎస్ఎఫ్ఐ కార్యదర్శి సమీర్, విద్యార్థుళు పాల్గొన్నారు.


బంటుమిల్లిలో...


చల్లపల్లిలో...



ఉయ్యూరులో...


గుడివాడలో...



తాడిగడపలో...


పామర్రులో...

16 వరకు ధాన్యం కొనుగోళ్లు జరపాలి : కౌలు రైతు సంఘం



ధర్నా చేస్తున్న రైతులు

ప్రజాశక్తి-గన్నవరం : ధాన్యం కొనుగోళ్ళను ఏప్రిల్ 16 వరకు కొనసాగించాలని ఏపీ కౌలు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పంచకర్ల రంగారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గన్నవరం మండలంలోని బుద్దవరం గ్రామం రైతు భరోసా కేంద్రం వద్ద ధాన్యం బకాయిలు చెల్లించాలని రైతులు, కౌలుదారులు శనివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రంగారావు మాట్లా డుతూ... జిల్లాలో ఇంకా ధాన్యం నూర్పుళ్ళు కొనసాగుతూనే ఉన్నాయని, అయితే ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్లు ఈ నెలాఖరుకు నిలిపివేస్తామని చెప్పిందని తెలిపారు.అదే జరిగితే నూర్పిడి చేసిన రైతులు ధాన్యం ఎవరికి అమ్ముకోవాలో తెలియని పరిస్థితి వస్తుందన్నారు. ఇప్పటికే ఆర్.బి కేల ద్వారా రైస్ మిల్లులకు తోలిన ధాన్యం కు జనవరి 15 నుంచి ఇప్పటివరకు డబ్బులు పడలేదన్నారు. జిల్లాలో 312 కోట్ల రూపాయలు బకాయిలు ఉన్నట్లుగా తెలిపారు. మరోవైపు కష్ణాజిల్లాలో ఇంకా నూర్పిడి చేయని కుప్పలు చాలా ఉన్నాయని, అందులోని ధాన్యంను కూడా కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. కోట్ల రూపాయలు బకాయిలు రైతులకు ఇవ్వకుండా నిలిపివేయడం సరికాదన్నారు. ఏపీ రైతు సంఘం జిల్లా నాయకులు సూరగాని సాంబశివరావు మాట్లాడుతూ ప్రభుత్వానికి రైతుల పేదలు పట్టడం లేదన్నారు. అనేక విధేయ ప్రయాసలకు వచ్చి పండించిన పంటకు గిట్టుబాటు ధర ఇవ్వకుండా మిల్లర్లు కోతలు పెడుతున్నారని చెప్పారు. రంగు మారిన ధాన్యం, తేమ శాతం పేరుతో బస్తాకు 100 రూపాయలు తగ్గించి ఇస్తున్న పరిస్థితి ఉందన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో స్థానిక రైతులు తాడిశెట్టి నాగేశ్వరావు, నక్క ఆదినారాయణ, నక్క వెంకటరామయ్య, దశరధరా మయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మల్లంపల్లి ఆంజనేయులు పాల్గొన్నారు.అనంతరం ఆర్ బి కే అధికారికి సమర్పించారు.

క్రీడలతో శారీరక, మానసికోల్లాసం

ప్రజాశక్తి-ఉంగుటూరు : విద్యార్థులకు విద్యతోపాటు క్రీడలు చాలా ముఖ్యమని, తద్వారా మానసిక ఉల్లాసం, శారీరకదారుడ్యం కలిగి ఉంటారని ప్రపంచ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ షేక్ సదియా అనే మాస్ అన్నారు. శనివారం ఉషారామా కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల వారు నిర్వహించిన క్రీడా వార్షికోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన సదియా అనేమాస్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుకు మాత్రమే పరిమితం అవుతున్నారని, చదువు ముఖ్యమే కానీ క్రీడలు చాలా ఉపయోగమని వాటి ద్వారా కనబరిచే ప్రతిభ వలన ప్రభుత్వ రంగాలలో ప్రత్యేక ఉద్యోగ కల్పన దొరుకుతుందని అన్నారు. దీనిని గమనించి క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని, మానసిక శారీరక ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. కళాశాల డైరెక్టర్ రాజశేఖర్, మరియు ప్రిన్సిపల్ డాక్టర్ జి వి కే ఎస్ వి ప్రసాద్ లు మాట్లాడుతూ తమ కళాశాలలో విద్యార్థులను రాష్ట్ర, జాతీయస్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దే దానికి కృషి చేస్తున్నా మని అన్నారు. అనంతరం కళాశాల లో నిర్వహించిన వివిద క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కళాశాల చైర్మన్ సుంకర రామబ్రహ్మం సదియాతో కలిసి బహుమ తులను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న షేక్ సదియా, క్రీడాకారులు



బహుమతులు అందిస్తున్న దృశ్యం

మలుపులు తిరుగుతున్న నందిగామ మున్సిపల్ రాజకీయం

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ మున్సిపల్ రాజకీయం మలుపులు తిరుగుతోంది. ఈ మున్సిపాలిటీని కైవసం చేసుకోవాలని విపక్ష తెలుగుదేశం నేతలు పావులు కదుపుతున్నారు. దీంతో అధికార వైసిపికి చెందిన నందిగామ ఎంఎల్ఎ మొండితోక జగన్మోహనరావు, ఎంఎల్‌సి మొండితోక అరుణ్‌కుమార్ ఎత్తులకు పైఎత్తులు వేస్తున్నారు. టిడిపిలో చేరిన 9వ వార్డు కౌన్సిలర్ విశ్వనాథపల్లి వాణి, మాజీ ఎంపిటిసి సభ్యులు పత్తిపాటి జయ రామారావు, కపారావు 24 గంటలు కూడా గడవకముందే వైసిపిలోకి రప్పించగలిగారు. శనివారం సాయంత్రం నందిగామ వైసిపి కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు సానికొమ్ము నాగార్జున రెడ్డి, ఎంఎల్‌సి మొండితోక అరుణ్ కుమార్ సమక్షంలో వారు తిరిగి ఆ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఒర్సు లక్ష్మీ, చల్లా బ్రహ్మం, దేవేందర్ రెడ్డి, బండారు వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.



తిరిగి వైసిపి చేరిన కౌన్సిలర్ విశ్వనాథ పల్లి వాణి

చెక్‌పోస్టుల వద్ద నిరంతర నిఘా

(మొదటి పేజీ తరువాయి)

సిబ్బందికి మార్గనిర్దేశం చేశారు. తిరువూరు, మైలవరం పరిధిలోని డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్లకు వివిధ ప్రాంతాలను సందర్శించారు. ఈసందర్భంగా డిల్లీరావు మాట్లాడుతూ జిల్లాలో 21 చెక్‌పోస్టుల కార్యకలాపాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నట్లు తెలిపారు. పోలీస్, ఎక్సైజ్, స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో (ఎస్ఈబీ) సిబ్బందితోపాటు సీఆర్‌పీఎఫ్ సిబ్బందిని కూడా మోహరించినట్లు వివరించారు. జిల్లాలో 42 ఫ్లయింగ్ స్క్వాడ్ బందాలు సమర్థవంతంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. రూ.50 వేలకు మించి నగదు తీసుకెళ్లకూడదని, తప్పనిసరైతే అందుకు సంబంధించి సరైన ఆధారాలు ఉండాలని, లేకుంటే నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నగదు సీజర్స్ పరిశీలనకు జిల్లాస్థాయి కమిటీ పనిచేస్తోందన్నారు. రూ.10 లక్షలకు మించితే ఆదాయ పన్ను శాఖకు సమాచారం ఇస్తామన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు కోటి రూపాయల వరకు నగదును, రెండున్నర కిలోల వరకు బంగారాన్ని సీజ్ చేసినట్లు తెలిపారు.

ఫిర్యాదులపై సత్వర విచారణ, పరిష్కారం సీ విజిల్‌తోపాటు, 1950 ఓటర్ హెల్ప్‌లైన్, నేషనల్ గ్రీవెన్స్ సర్వీసెస్ పోర్టల్ (ఎన్‌జీఎస్‌పీ), జిల్లాస్థాయి కాల్‌సెంటర్ తదితరాలకు వస్తున్న ఫిర్యాదులపై ప్రత్యేక బందాలు సత్వరం స్పందించి.. నాణ్యతతో పరిష్కరిస్తున్నట్లు డిల్లీరావు తెలిపారు. పరిష్కారానికి సంబంధించిన వివరాలను ఫిర్యాదుదారునికి తెలుపుతున్నట్లు చెప్పారు. ప్రింట్, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియాలో వస్తున్న ప్రతికూల వార్తల పర్యవేక్షణకు ప్రత్యేక బందాలు పనిచేస్తున్నట్లు వివరించారు. సీజర్స్ మేనేజ్‌మెంట్ వ్యవస్థ, నివేదికల నిర్వహణ వ్యవస్థ (ఆర్ఎంఎస్) కూడా పకడ్బందీగా పనిచేస్తున్నట్లు తెలిపారు. కలెక్టర్ వెంట తిరువూరు ఆర్‌డీవో కె.మాధవి, ఏసీపీ మురళీ మోహన్, వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

ఎంసిఎంసి, సోషల్ మీడియా విభాగాలను సందర్శించిన కలెక్టర్

ప్రజాశక్తి - విజయవాడ : ఎన్నికలను నిష్పక్షపాతంగా, పారదర్శకంగా, జవాబుదారీతనంతో నిర్వహించే క్రమంలో తీసుకుంటున్న చర్యల్లో భాగంగా నగరంలోని జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన వివిధ విభాగాలను కలెక్టర్ డిల్లీరావు శనివారం సందర్శించారు. జిల్లాస్థాయి మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ (ఎంసీఎంసీ), సోషల్ మీడియా సెల్, గ్రీవెన్సుల పరిష్కార కమిటీ తదితర విభాగాల అధికారులు, సిబ్బందితో మాట్లాడారు.



ఎంసిఎంసి, సోషల్ మీడియా సిబ్బందితో మాట్లాడుతున్న కలెక్టర్ ఎస్.డిల్లీరావు

టిడిపి క్లస్టర్ ఇన్చార్జుల నియామకం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో క్లస్టర్ ఇన్చార్జులను నియమించినట్లు టిడిపి రాష్ట్ర నాయకులు, మాజీ ఎంఎల్‌సి బుద్దా వెంకన్న, ఎపి పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ నాగుల్ మీరా తెలిపారు. వన్‌టౌన్ లోని బుద్దా వెంకన్న కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో మొత్తం 11 మందిని నియమించామని, వారు ఆయా డివిజన్ల పరిధిలోని డివిజన్ అధ్యక్షులను, యూనిటీ ఇన్చార్జులను సమన్వయం చేసుకుని టిడిపి విజయానికి కృషి చేస్తారని తెలిపారు.

బహిరంగ ప్రకటన

నా క్లయింట్ అయిన ఎన్.టి.ఆర్ జిల్లా, వియవాడ సిటి, లబ్బీపేట, ప్రగతి నగర్, డోరు నెం.40-20-33రు కాపురస్తుడు మౌలా షరీఫ్ గారి కుమారుడు షేక్ రిజ్వాన్ బాష అను వారు సంజాయిషి పొంది యవన్మందికి తెలియజేయునది ఏమనగా...

నా క్లయింట్ దిగువ తెలిపిన షెడ్యూలు దాఖలా ఆస్థికి యాజమాని అయివున్నారు. నా క్లయింట్ సదరు ఆస్థికి సంబంధించిన దస్తావేజు అనగా శ్రీ విజయవాడ సబ్-రిజిస్ట్రారు వారి ఆఫీసులో రిజిష్టరు కాబడిన విక్రయ దస్తావేజు నెం.3953/1985రుగా తేది. 14-06-1985ను మరియు ఇతర కాగితములను ఒక కవర్ నందు పెట్టుకొని జిరాక్స్ తీయించుకొను నిమిత్తము ఇంటి నుండి బయలుదేరి విజయవాడ బస్టాండ్ వద్ద గల జిరాక్స్ తీయించుకొని వచ్చిన కవర్ మరియు అందులోని ఒర్జినల్ దస్తావేజులు, ఇతర కాగితములు కనబడియుండలేదు. వెంటనే సదరు ఒర్జినల్ దస్తావేజు గురించి చుట్టుప్రక్కల వెతికిననూ, విచారించిననూ సదరు దస్తావేజు దొరికియుండలేదు. కావున పై తెలిపిన ఒర్జినల్ దస్తావేజు ఎవరికైననూ దొరికిన యెడల, ఈ దిగువ తెలిపిన అడ్రస్సుకు స్వయముగా గాని, రిజిష్టరు పోస్టు ద్వారా గాని అందచేయగలరు. అట్లు గాన సదరు దస్తావేజు దొరికిన వ్యక్తి ఎవ్వరైననూ, వాటిని ఉపయోగించి ఎట్టి లావాదేవీలు జరిపిననూ అవి నా క్లయింటునకు బైండు చేయజాలవని మరియు అట్టి వారిపై నా క్లయింటు చట్ట పరమైన చర్యలు తీసుకొనబడునని యిందు మూలముగా యావన్మందికి తెలియజేయటమైనది.

షెడ్యూలు: - పూర్వం కృష్ణాజిల్లా, ప్రస్తుతం ఎన్.టి.ఆర్ జిల్లా, ఇబ్రహీంట్నం సబ్-డి॥ ఇబ్రహీంపట్నం యిలాకా జూపూడి గ్రామ పంచాయితీ ఏరియాలో చేరిన జూపూడి గ్రామం తాలూకు డి.నెం. 91రులో ప్లాటు నెం. 37రు దాఖలా చ.గ.225లు స్థిరాస్థి ఖాళీ నివేశన స్థలమునకు హద్దులు.
తూర్పు: - బజారు హద్దు. అ. 39. 0లు
దక్షిణం:- రోడ్డు హద్దు. అ. 52. 0లు
పడమర:- బాలూరు సత్యనారాయణ గారి ప్లాటు నెం. 38రు హద్దు. అ. 39. 0లు
ఉత్తరం:- పటాలస్వామి సీతారామయ్య వగైరాల భూమి హద్దు. అ. 52. 0లు

ఈ హద్దుల మధ్య చ.గ.225లు లేక చ.మీ. 188.122ర్లు స్థలము మాత్రం.

కంచర్ల త్రినాథ్ కుమార్
న్యాయవాది, కొలనుకొండ.
సెల్ నెం. 99080 15980
విజయవాడ
22-03-2023

గ్రామపంచాయతీ కార్యాలయం - పొట్టిపాడు
టెండర్ ప్రకటన

ఆర్.ఓ.సి. నెం. 1/2024 **తేది : 22-03-2024**

కృష్ణాజిల్లా, ఉంగుటూరు మండలం, పొట్టిపాడు గ్రామపంచాయతీ ఈ దిగువ తెలిపిన పనులు నిర్వహించుటకు గాను కాంట్రాక్ట్ లేబరు ఏజన్సీ పద్ధతి ద్వారా తీసుకొనుటకు టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లు ది.26-03-2024 మంగళవారం మధ్యాహ్నం 12-00 గం.లకు కార్యదర్శి గారిచేగాని లేక వారి అనుమతి పొందిన వారిచేగాని పంచాయతీ కార్యాలయంలో టెండర్లు స్వీకరించబడును. తదుపరి మధ్యాహ్నం 3-00 గం.లకు హాజరైన వారి సమక్షంలో టెండర్లు తెరువబడును. కావున ఇతర వివరములు కార్యాలయం పనిచేయు వేళల్లో తెలుసుకొన వచ్చును.

వ.నెం.	పనిపేరు	సంఖ్య	ధరావత్తు	కాలపరిమితి
1.	పారిశుధ్య పనుల కొరకు	2	రూ.1000/-	01-04-2024 నుండి 31-03-2025 వరకు
2.	మంచినీటి సరఫరా కొరకు	1	రూ.1000/-	- డిటో-
3.	వీధిలైట్ల రిపేరు కొరకు	1	రూ.1000/-	- డిటో-

నోటు : 1) నిధుల నిల్వలను బట్టి నెలకు ఒక పర్యాయం సొమ్ము చెల్లించబడును. 2) డిపాజిట్టు చెల్లించని వారి టెండర్లు స్వీకరించబడవు. 3) పనిలో అనుభవము వున్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

సం॥ గంటా అప్పారావు
పంచాయతీ కార్యదర్శి,
పొట్టిపాడు గ్రామపంచాయతీ.

గ్రామపంచాయతీ కార్యాలయము, గుడ్లవల్లేరు

ఆర్ఓసి నెం. 02/2024 **తేది : 18-03-2024**

కృష్ణాజిల్లా, గుడ్లవల్లేరు మండలం, గుడ్లవల్లేరు గ్రామపంచాయతీలో కాంట్రాక్టు లేబరు పద్ధతిపై ఈ దిగువ నుదహరించిన పనులు ది. 01-04-2024 నుండి ది. 31-03-2025 వరకు అనగా ఒక సం॥ కాలమునకు పనిచేయుటకుగాను ది. 26-03-2024వ తేదీ మంగళవారం ఉదయం 10-00 గం.ల నుండి 01-00 గంటల వరకు గ్రామపంచాయతీ కార్యాలయము వద్ద పంచాయతీ కార్యదర్శి వారిచే లేదా వారి అనుమతి పొందిన వారిచే గానీ సీల్డు టెండర్లు స్వీకరించబడును. అదేరోజు ఉదయం గం.03-00 లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో సీల్డు టెండర్లు తెరువబడును. టెండరు ధరావత్తు లేదా హామీపత్రము చెల్లించిన రశీదు ఇందుతో జతపరచవలెను. ప్రభుత్వ షరతులకు లోబడి టెండర్లు దాఖలు చేయవలెను. ఇతర వివరములు కార్యాలయము పనిచేయు వేళలయందు తెలుసుకొనవచ్చును.

వ. నెం.	పనిపేరు	పనిచేయు కాలము	ధరావత్తు లేదా హామీపత్రము
1.	పారిశుధ్య పనులు నిర్వహించుటకు 30 మందిని సరఫరా 20 మంది పురుషులు, 10 స్త్రీలు (20+10) = 30	ది.01-04-2024 నుండి ది.31-3-2025 వరకు	రూ.5000/-లు లేదా హామీపత్రము
2.	నీటి సరఫరా నిర్వహణకు-2 (ఇద్దరు) ఆపరేటర్లు	- డిటో-	రూ.5000/-లు లేదా హామీపత్రము
3.	నీటి సరఫరా నిర్వహణ సహాయకులు-5 (ఐదుగురు)	- డిటో-	రూ.5000/-లు లేదా హామీపత్రము
4.	పారిశుధ్య ట్రాక్టర్-2, వ్యాను నడుపుటకు-1 (మొత్తం ముగ్గురు) డ్రైవర్లు కావలెను. (లైసెన్సు తప్పనిసరి)	- డిటో-।	రూ.5000/-లు లేదా హామీపత్రము
5.	వీధి దీపాల నిర్వహణ నిమిత్తం ఎలక్ట్రీషియన్‌గా వ్యక్తి సేవలు మాత్రము.	- డిటో-	రూ.5000/-లు లేదా హామీపత్రము

నోట్:-1 ప్రసుతము పనిచేయుచున్న వారికి, చేయించుచున్న వారికీ ప్రథమ ప్రాధాన్యత ఇవ్వబడును. 2) పంచాయతీ నిధులు నిల్వలను బట్టి సొమ్ము చెల్లింపు జరుగును. 3) గ్రామపంచాయతీ కార్యదర్శి వారు చెప్పిన పనిచేయవలెను. రోజుకు 8 (ఎనిమిది) గంటలు పనిచేయవలెను. (4) టెండర్లు స్వీకరించుటకు, తిరస్కరించుటకు పంచాయతీ వారికి పూర్తి అధికారము కలదు. (5) సంబంధిత అధికారుల నుండి అనుమతి ఉత్తర్వులు పొందిన తదుపరి టెండరులో నమోదు కాబడిన మొత్తము చెల్లించబడును. దానికి లోబడి టెండర్లు దాఖలు చేయవలెను.

సవరణ :- ఈ నెల 23వ తేదీన ప్రజాశక్తి దినపత్రిక జిల్లా ఎడిషన్‌లో ప్రచురించబడిన గుడ్లవల్లేరు మండలం, గుడ్లవల్లేరు గ్రామపంచాయతీ టెండరు ప్రకటనలో నోట్ కాలంలో 2వ కాలంలో టెండరుదారునికి వయస్సు 58 సం॥ల లోపు ఉండవలెను. అనేది తప్పుగా ప్రచురితం కాబడినది దీనిని పరిగణలోకి తీసుకోవద్దని కోరడమైనది.

సం/- ప్రత్యేక అధికారి
గ్రామపంచాయతీ, గుడ్లవల్లేరు

సం/- పంచాయతీ కార్యదర్శి
గ్రామపంచాయతీ, గుడ్లవల్లేరు.

గ్రామపంచాయతీ కార్యాలయం, అశ్వరావుపాలెం
అవనిగడ్డ మండలం, కృష్ణాజిల్లా
టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి. నెం. నిల్/2024 **తేది : 29-02-2024**

కృష్ణాజిల్లా, అవనిగడ్డ మండలం, అశ్వరావుపాలెం గ్రామపంచాయతీకి ఈ దిగువ తెలిపిన షెడ్యూల్ పనులు చేయుటకు 2024-25 ఆర్థిక సంవత్సరనకు సీల్డు టెండర్లు ది. 26-03-2024వ తేదీన ఉదయం 10-00 గం.లకు అశ్వరావుపాలెం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద పంచాయతీ కార్యదర్శి వారిచేగానీ, వారిచే అనుమతి పొందిన వారిచేగానీ తీసుకొని అదేరోజు మధ్యాహ్నం 2-30 గం.లకు హాజరైన టెండరుదార్ల సమక్షంలో టెండర్లు తెరువబడును. మిగిలిన విషయములు ఆఫీసు పనిచేయు వేళలయందు అడిగి తెలుసుకొనగలరు.

వ.నెం.	పనివివరములు	టెండరు కాలపరిమితి	చెల్లించవలసిన ధరావత్తు
1.	రే॥కా॥ పద్ధతిపై పిడబ్ల్యుఎస్ (మోటారు ఆపరేటర్లుగా పనిచేయుటకుగానూ-1 (ఒకరు)	ది.01-04-2024 నుండి ది.31-03-2025 వరకు	రూ.500/- లేదా డిపాజిట్ హామీపత్రం
2.	రే॥కా॥ పద్ధతిపై వీధి దీపములు రిపేర్లు చేయుటకు, వేయుటకుగానూ-1 (ఒకరు)	ది.01-04-2024 నుండి ది.31-03-2025 వరకు	రూ.500/- లేదా డిపాజిట్ హామీపత్రం
3.	రే॥కా॥ పద్ధతిపై పారిశుధ్య పనులు చేయుటకుగానూ-1 (ఒకరు)	ది.01-04-2024 నుండి ది.31-03-2025 వరకు	రూ.500/- లేదా డిపాజిట్ హామీపత్రం

పంచాయతీ కార్యదర్శి నోట్ :
1) పంచాయతీ నిధుల లభ్యతను బట్టి పేమెంట్ చేయబడును. 2) గతంలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. 3. ధరావత్తు చెల్లించి రశీదు జిరాక్స్ ఉంచి టెండరు వేయవలెను.
4) గ్రామపంచాయతీ వారి ఆమోదం మేరకు టెండరు కాయపర్చబడును.

సం/- జె.అవ్వమ్మ
పంచాయతీ కార్యదర్శి
గ్రామపంచాయతీ, అశ్వరావుపాలెం

సం/- పంద్రాజు నాగ వెంకట లంకమ్మ ప్రసాద్
సర్పంచ్,
గ్రామపంచాయతీ, అశ్వరావుపాలెం

గ్రామపంచాయతీ కార్యాలయం, వేకనూరు
అవనిగడ్డ మండలం, కృష్ణాజిల్లా
టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి. నెం. 13/2023 **తేది : 29-02-2024**

కృష్ణాజిల్లా, అవనిగడ్డ మండలం, వేకనూరు గ్రామపంచాయతీకి ఈ దిగువ తెలిపిన షెడ్యూల్ పనులు చేయుటకు 2024-25 ఆర్థిక సంవత్సరనకు సీల్డు టెండర్లు ది. 26-03-2024వ తేదీన ఉదయం 10-00 గం.లకు వేకనూరు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద పంచాయతీ కార్యదర్శి వారిచేగానీ, వారిచే అనుమతి పొందిన వారిచేగానీ తీసుకొని అదేరోజు మధ్యాహ్నం 2-30 గం.లకు హాజరైన టెండరుదార్ల సమక్షంలో టెండర్లు తెరువబడును. మిగిలిన విషయములు ఆఫీసు పనిచేయు వేళలయందు అడిగి తెలుసుకొనగలరు.

వ.నెం.	పనివివరములు	టెండరు కాలపరిమితి	చెల్లించవలసిన ధరావత్తు
1.	రే॥కా॥ పద్ధతిపై పిడబ్ల్యుఎస్ (మోటారు ఆపరేటర్లుగా పనిచేయుటకు గానూ -4 (నలుగురు)	ది.01-04-2024 నుండి ది.31-03-2025 వరకు	ఒక్కొక్కరికి రూ.500/- చొప్పున మొత్తం రూ.2000/- లేదా డిపాజిట్ హామీపత్రం
2.	రే॥కా॥ పద్ధతిపై వీధి దీపములు రిపేర్లు చేయుటకు, వేయుటకుగానూ-1 (ఒకరు)	ది.01-04-2024 నుండి ది.31-03-2025 వరకు	రూ.500/- లేదా డిపాజిట్ హామీపత్రం
3.	రే॥కా॥ పద్ధతిపై పారిశుధ్య పనులు చేయుటకుగానూ-2 (ఇద్దరు)	ది.01-04-2024 నుండి ది.31-03-2025 వరకు	ఒక్కొక్కరికి రూ.500/- చొప్పున మొత్తం రూ.1000/- లేదా డిపాజిట్ హామీపత్రం

పంచాయతీ కార్యదర్శి నోట్ :
1) పంచాయతీ నిధుల లభ్యతను బట్టి పేమెంట్ చేయబడును. 2) గతంలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. 3. ధరావత్తు చెల్లించి రశీదు జిరాక్స్ ఉంచి టెండరు వేయవలెను.
4) గ్రామపంచాయతీ వారి ఆమోదం మేరకు టెండరు కాయపర్చబడును.

సం/- జె.అవ్వమ్మ
పంచాయతీ కార్యదర్శి
గ్రామపంచాయతీ, వేకనూరు

సం/- తుంగల శ్రీలక్ష్మీ
సర్పంచ్,
గ్రామపంచాయతీ, వేకనూరు

గ్రామపంచాయతీ కార్యాలయం, తుంగలవారిపాలెం
అవనిగడ్డ మండలం, కృష్ణాజిల్లా
టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి. నెం. నిల్/2024 **తేది : 29-02-2024**

కృష్ణాజిల్లా, అవనిగడ్డ మండలం, వేకనూరు గ్రామపంచాయతీకి ఈ దిగువ తెలిపిన షెడ్యూల్ పనులు చేయుటకు 2024-25 ఆర్థిక సంవత్సరనకు సీల్డు టెండర్లు ది. 27-03-2024వ తేదీన ఉదయం 10-00 గం.లకు తుంగలవారిపాలెం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద పంచాయతీ కార్యదర్శి వారిచేగానీ, వారిచే అనుమతి పొందిన వారిచేగానీ తీసుకొని అదేరోజు మధ్యాహ్నం 2-30 గం.లకు హాజరైన టెండరుదార్ల సమక్షంలో టెండర్లు తెరువబడును. మిగిలిన విషయములు ఆఫీసు పనిచేయు వేళలయందు అడిగి తెలుసుకొనగలరు.

వ.నెం.	పనివివరములు	టెండరు కాలపరిమితి	చెల్లించవలసిన ధరావత్తు
1.	రే॥కా॥ పద్ధతిపై పిడబ్ల్యుఎస్ మోటారు ఆపరేటర్లుగా పనిచేయుటకు గానూ -1 (ఒకరికి)	ది.01-04-2024 నుండి ది.31-03-2025 వరకు	రూ.500/- లేదా డిపాజిట్ హామీపత్రం
2.	రే॥కా॥ పద్ధతిపై వీధి దీపములు రిపేర్లు చేయుటకు, వేయుటకుగానూ-1 (ఒకరికి)	ది.01-04-2024 నుండి ది.31-03-2025 వరకు	రూ.500/- లేదా డిపాజిట్ హామీపత్రం

పంచాయతీ కార్యదర్శి నోట్ :
1) పంచాయతీ నిధుల లభ్యతను బట్టి పేమెంట్ చేయబడును.
2) గతంలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
3. ధరావత్తు చెల్లించి రశీదు జిరాక్స్ ఉంచి టెండరు వేయవలెను.
4) గ్రామపంచాయతీ వారి ఆమోదం మేరకు టెండరు కాయపర్చబడును.

సం/- జె.అవ్వమ్మ
పంచాయతీ కార్యదర్శి
గ్రామపంచాయతీ, తుంగలవారిపాలెం.

సం/- తుంగల వాసుదేవరాజు
సర్పంచ్,
గ్రామపంచాయతీ, తుంగలవారిపాలెం.

ఇరువురికి సత్కారం

ప్రజాశక్తి-చల్లపల్లి : కృష్ణాజిల్లా వైసీపీ మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన సయ్యద్ సికిందర్, పంచాయతీరాజ్ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమితులైన వేమూరి గోవర్ధనరావులను శుక్రవారం ఘనంగా సత్కరించారు. ని వైసీపీ చల్లపల్లి మండల యూత్ కన్వీనర్ వెనిగళ్ల తారక జగదీష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ మోతుకూరి ఏడుకొండలు, మాజీ సర్పంచ్ పైడిపాముల వెంకటేశ్వరరావు, జేసీఎస్ మండల కన్వీనర్ యడ్ల జగదీష్, వైసీపీ నాయకులు అల్లంశెట్టి మధు, నల్లమోతు వీరయ్య, పరుచూరి బాబు, నెరుసు రాఘవేంద్ర, లంక చినబాబు, అల్లంశెట్టి మధు, జుజ్జువరపు భాగ్యారావు, ముళ్ళపూడి జగన్మోహనరావు పాల్గొన్నారు. ఐ



ప్రచారం నిర్వహిస్తున్న సింహాద్రి రమేష్

హోరాహోరీగా ప్రచారం

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు అవనిగడ్డ పురవీధులలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. శనివారం సంత మార్కెట్ రోడ్డు స్టేట్ బ్యాంకు రోడ్ పట్టణంలోని పలు ప్రాంతాల్లో వ్యాపార స్తులతో పాటు పలు గృహాలను సందర్శించి ఓట్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కొక్కిలిగడ్డ వీర వెంకటేశ్వరరావు, ఎంపీపీ తుంగల సుమతి దేవి, జడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ, సర్పంచ్ గో రుముచ్చు ఉమా, ఎంపీటీసీ సభ్యురాలు గొ ళ్ళ కృష్ణకుమారి పాల్గొన్నారు

గొడుగులు వితరణ

ప్రజాశక్తి - గుడివాడ : స్థానిక జగన్నాధపురంలో ఉన్న శ్రీ భూనీలా సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి వారి దేవస్థానానికి మాటూరి రంగనాథ్ దంపతులు శనివారం రెండు గొడుగులను అం ందజేశారు. ఈ కార్యక్రమ ములో దేవస్థానం చైర్మన్ డొక్కు రాంబాబు, సభ్యులు దొండపాటి కష్ణారావు, వంగపండు బ్రహ్మాజీ, ధనలక్ష్మి, సునీత ఆలయ ఈఓ పాల్గొన్నారు.

పేదలకు మేలు చేయడమే లక్ష్యం : చంద్రశేఖర్

ప్రజాశక్తి-అవనిగడ్డ : తాను ఎంపీగా విజయం సాధిస్తే విద్య వైద్యంతో పాటు పేదలకు మేలు చేసే విధంగా కషి చేస్తానని బందరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు అభ్యర్థి డాక్టర్ సింహాద్రి చంద్రశేఖర్ స్పష్టం చేశారు. శనివారం అవనిగడ్డలోని ఆయన స్వగహం వద్ద నియోజకవర్గస్థాయి పాత్రికేయులతో మాట్లాడారు. మచిలీపట్నం నియోజకవర్గంలో అత్యధికంగా సముద్ర నది తీరా ప్రాంతాలు, మారుమూల గ్రామాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. ఇక్కడ పేదలకు అత్యవసరమైన వైద్య సేవలు మెరుగైన వైద్య సేవల కోసం దూర ప్రాంతం వెళ్లకుండా మచిలీపట్నంలోని మెడికల్ కళాశాలలో అన్ని వైద్య సదుపాయాలు కల్పిస్తామన్నారు. పేదలకు సరైన విద్యా వైద్య అవకాశాలు కల్పించడం, జీవన ప్రమాణాలు పెంచడం, మాతా శిశు మరణాలు తగ్గించడం, గర్భస్థ శిశు మరణాలు తగ్గించడం, పౌష్టికాహార లోపాన్ని అధిగమించడమే నిజమైన అభివద్ధికి కొలమానాలన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ చంద్రశేఖర్

అభివద్ధి అంటే పేద జీవితాల్లో మార్పు రావడమే నిజమైన అభివృద్ధి అన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్ తనయుడు సింహాద్రి రామ్ చరణ్, వైసిపి నాయకులు నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, పార్టీ నాయకులు గుడివాక శివరావు సింహాద్రి రత్నారావు తదితరులు పాల్గొన్నారు

కెయులో హోలీ సంబరాలు

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : కష్ణా విశ్వవిద్యాలయంలోని రసాయన శాస్త్ర విభాగంలో ఒకరోజు ముందుగానే హెూలీ పండుగ సంబరాలు అంబరాన్ని అంటాయి. ఆదివారం, సోమవారం సెలవు దినాలు కావటంతో విద్యార్థులు ఒక రోజు ముందుగానే హెూలీ పండుగ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యా ర్థులు వివిధ రంగులతో ఉల్లాసంగా ఉత్సాహంగా ఆడుకున్నారు. ఈ సందర్భంగా రసాయన శా స్త్ర విభాగాధిపతి మాట్లాడుతూ క్రీడలను, పండగలను, మన సంస్కృతి సంప్రదా యాలను, విద్యార్థిని విద్యార్థులకు దగ్గర చేసి, వారిని వాటిలో పాల్గొనే విధంగా తోడ్పాటును అందించడంలో రసాయన శాస్త్ర విభాగం ఎల్లప్పుడూ ముందు వరుసలో



ఉంటుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రసాయనశాస్త్ర విభాగాధిపతి డా.డి. రామశేఖర రెడ్డి, బోధనా మరియు బోధనేతర సిబ్బంది జి.రవి, డా.కె.పుష్పలత, డా.యస్.రాంబాబు, డా.టి. అనిల్ కుమార్ పాల్గొన్నారు.

బాలస్వామి కుటుంబ సభ్యుల సేవలు అభినందనీయం

ప్రజాశక్తి - గుడివాడ : నేటి యుగంలో తల్లిదండ్రులను అనాథ ఆశ్రమాలలో వదలి వెళుతున్న తరుణంలో 40 సంవత్సరాలుగా తండ్రి గంటా బాలస్వామి జ్ఞాపకార్థం పేదలు, వృద్ధుల కోసం దుస్తులు, భోజనం సాదుపాయాలు కల్పించడం అభినందనీ యమని ఫాదర్ గుజ్జుల మైఖేల్ అన్నారు. శనివారం స్థానిక ఏలూరురోడ్డులోని మౌంట్ కార్మెల్‌మాత(ఆర్‌సియం) దేవాల యంలో గంటా బాలస్వామి కుమారులు, కుమార్తెలు ఏర్పాటు చేసిన భోజనం, టిఫిన్, పండ్లను ఫాదర్ గుజ్జుల మైఖేల్ చేతుల మీదుగా అందజేశారు. ఈ



బాలస్వామికి నివాళులర్పిస్తున్న దృశ్యం

కార్యక్రమంలో కౌన్సిల్ అధ్యక్షుడు ఏలేటి విలియంజోషి, కౌన్సిల్ సభ్యులు ఇంటి స్వామిదాసు, వీరా బత్తిన జీవరత్నం, వంగా ఆనంద్, మహేష్, బాలరాజు, యూత్ సభ్యులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

వెన్నుపోటు రాజకీయాలు టిడిపికి అలవాటే : దేవినేని స్మిత

ప్రజాశక్తి-కంకిపాడు : పెనమలూరు టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థిగా బోడె ప్రసాదు ప్రకటించడం పట్ల టిడిపి రాష్ట్ర మహిళ నేత దేవినేని స్మిత ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం ఆమె మాట్లాడుతూ పెనమలూరు టికెట్ బోడే ప్రసాద్కు కేటాయించడం తగదన్నారు. ఎన్నో ఏళ్లుగా పార్టీ కోసం కష్టపడుతున్న తమకు కేటాయించక పోవడానికి కారణం ఏమిటో చెప్పాలని ప్రశ్నించారు. వెన్నుపోటు రాజకీయాలు చేయడం టీడీపీకి అలవాటుగా మారిందన్నారు. బోడే ప్రసాద్ బ్లాక్‌మెయిల్ రాజకీయాలకు చంద్రబాబు భయపడ్డారని ఎద్దేవా చేశారు.



రిటైర్డ్ ఉపాధ్యాయులు ఐజక్ మృతి

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : మండలంలోని దేవరపల్లి గ్రామ ప్రముఖ ఉపాధ్యాయుడు, సంఘ సేవకుడు రిటైర్డ్ ఉపాధ్యాయుడు రావెల ఐజక్(86) శనివారం మృతి చెందారు. అనారోగ్య కారణంగా గత వారం రోజుల నుంచి చికిత్స పొందుతూ మృతిచెందారు. భార్య మహాలక్ష్మి ఉపాధ్యాయ వత్తిలో కొనసాగి ఇటీవల మృతి చెందారు. భార్యాభర్తలిద్దరూ ఉపాధ్యాయ వృత్తిలో నిబద్ధతతో పనిచేసి అనేకమంది విద్యార్థులను తీర్చిదిద్దిన వ్యక్తులుగా ఐజాక్, మహాలక్ష్మిలకు మంచి పేరు ఉంది. ఉపాధ్యాయునిగా రిటైర్ అయిన అనంతరం పాస్టర్ గా కూడా ఐజాక్ క్రైస్తవ సంఘాల్లో క్రీస్తు బోధనను బోధించారు. వీరికి ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఐజాక్ మృతదేహానికి పలువురు పాస్టర్స్, ఉపాధ్యాయులు నివాళులర్పించారు. పాస్టర్ వల్లభా పురపు అబ్రహం, పాస్టర్ చోరగుడి బుజ్జిబాబు (జోసఫ్), దేవరపల్లి నాగరాజు,పెదపూడి కోటేశ్వ రరావు(బాబురావు) తదితరులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని దర్శించుకున్న ప్రభుత్వ అదనపు న్యాయ కార్యదర్శి

ప్రజాశక్తి-మోపిదేవి : మోపిదేవిలో కొలువు తీరిన శ్రీ సుబ్రహ్మణ్యే శ్వర స్వామి వారిని ప్రభుత్వ అదనపు న్యాయ కార్యదర్శి వడ్డది సునీత దర్శించుకున్నారు. దేవస్థానానికి వచ్చిన సునీత, శ్రీకాకుళం జిల్లా వినియోగదారుల ఫోరం సభ్యులు షణ్ముఖరావు దంపతులకు ఆలయ అర్చకులు స్వాగతం పలకగా, ఆలయ ఆవరణలో గల నాగపుట్టలో పాలు పోసి మొక్కులు చెల్లించు కున్నారు. స్వామి వారిని దర్శించుకోగా ఆలయ పండితులు వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ మర్యాదలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏజీపీ నరహరశెట్టి ఈశ్వరరావు, ఆలయ సుపరింటెండెంట్ బొప్పన సత్యనారాయణ, యస్.ఐ వీరవెంకట సత్యనారాయణ, అవనిగడ్డ బార్ అసోసియేషన్ అధ్యక్షులు సనకా రఘురామ ప్రసాద్ లు పాల్గొన్నారు.



బిల్లులు రాక ఇబ్బందులు

- వడ్డీలకు తెచ్చి మరీ ఇళ్ల నిర్మాణాలు
- అప్పుల ఊబిలో కొట్టుమిట్టాడుతున్న కుటుంబాలు



జగనన్న కాలనీలో ఒకటైన పైడమ్మ కాలనీ

ప్రజాశక్తి-పెడన : రెక్కడితే గాని డొక్కాడని జీవితాల్లో సొంత కూడు, గూడు, గుడ్డ ఏర్పాటు చేయాలని ధృడ సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం పలు సంక్షేమ, అభివద్ధి పథకాలను అమలు చేస్తుంది. వీటిని అర్హులైన లబ్ధిదారులకు పూర్తిస్థాయిలో సద్వినియోగం అయ్యేలా చర్యలు చేపట్టాల్సిన అధికారులు, నాయకుల నిర్లక్ష్యం కారణంగా నిరుపేద కుటుంబాలు అప్పుల ఊబిలో కొట్టుమిట్టాడుతున్నాయి. ఫలితంగా కూలి, నాలి చేసుకుంటూ ఒక పూట పస్తుంటూ చేసిన అప్పులకు వడ్డీలు చెల్లించాల్సి వస్తుందని లబ్ధిదారులు ఆవేదన వెళ్లబుచ్చుతున్నారు. పలుమార్లు నాయకుల, అధికారుల కార్యాలయాలు చుట్టు ప్రదక్షిణలు చేసినప్పటికీ ఫలితం లేదని వారు బోరును విలపిస్తున్నారు. వివరాల్లో వెళితే పట్టణ పరిధిలో పైడమ్మ కాలనీ, పల్లోటి 1, 2 కాలనీలో 2140 మంది అర్హులైన లబ్ధిదారులకు నివేసన స్థలాలు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. అయితే వీటిల్లో పునాదులు వేసినవి 460, వాటిపై భాగం 439 అలాగే సన్ సైడ్ 214, రూమ్ లెవెల్ 96 అదేవిధంగా స్లాబ్ వేసి ప్లాస్టింగులు కూడా చేసి చేసినవి 936గా అధికారుల రికార్డులు చెబుతున్నాయి. అయితే నేటికీ సగం మందికి కూడా బిల్లులు చెల్లించలేదని లబ్ధిదారులు ఆరోపిస్తున్నారు. పునాదులు వేసి సన్ సైడ్ వరకు వేసిన దాదాపు 400 గృహాల వారు మూడు నెలల నుంచి బిల్లులు రావడం లేదంటూ బోరును విలపిస్తున్నారు. తమకు సకాలంలో బిల్లులు చెల్లించాలని నాయకులు, అధికారుల చుట్టూ నెల తరబడి తిరుగుతున్నా పట్టించుకునే వారే కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ఏళ్ల తరబడి రోడ్లు, రైల్వే, పోరంబోకు, మున్సిపల్ ఖాళీ స్థలాల్లో పాకలు, గుడిసెలు వేసుకుని జీవనాన్ని కొనసాగిస్తున్నామని అధికారుల బిల్లులు జాప్యం కారణంగా సొంతింటి కలగానే మిగిలిపోతుందని వారు వాపోతున్నారు.

ఆరు నెలలుగా కార్యాలయాలు చుట్టు తిరుగుతూనే ఉన్నాం : పారి ఉషారాణి.



మా ఇంటికి స్లాబ్, ప్లాస్టింగులు చేసి ఆరు నెలలుగా అయింది. అప్పటి నుంచి సచివాలయం, గృహ నిర్మాణ శాఖ అధికారి కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తూనే ఉన్నాం. అయిన ప్పటికీ బిల్లులు అవడం లేదు. మాకు ఇంకా రెండు బిల్లులు రావాల్సి ఉంది. ఏళ్ల తరబడి రోడ్డు పక్కనే గుడిసెలోనే మేము జీవిస్తున్నాం. మరోవైపు వీటిని తొలగించాలని అధికారులు ఒత్తిడి తీసుకొస్తున్నారు.

అధిక వడ్డీలకు డబ్బులు తెచ్చాం : సత్తు బేబిరాణి



రాష్ట్ర ప్రభుత్వం ఇల్లు నిర్మించుకునేందుకు స్థలం ఇచ్చిందని ఎంతో సంతోషించాం. దీంతో మా దగ్గర డబ్బులు చాలక అధిక వడ్డీకి తెచ్చి ఇంటి పని పూర్తి చేశాం. రంగులు కూడా వేసుకున్నా ఐదు నెలలైనా నేటికీ బిల్లులు రాకపోవడంతో రైల్వే వారికి చెందిన స్థలంలోని తాటాకు పాకలు జీవనాన్ని కొనసాగిస్తున్నాం. రోజు కూలి పనిచేయగా వచ్చిన డబ్బులు వడ్డీలకే సరిపోతున్నాయి.



చెక్‌పోస్టుల పరిశీలన

ప్రజాశక్తి - తిరువూరు : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో అక్రమంగా తరలించబోయే డబ్బు, మద్యాన్ని నివారించేందుకు జిల్లాలో 21 అంతర్రాష్ట్ర చెక్ పోస్టులు ఏర్పాటు చేశామని విజయవాడ పోలీస్ కమిషనర్ కాంతి రాణా టాటా తెలిపారు. తిరువూరులోని ఆంధ్ర, తెలంగాణ అంతర్రాష్ట్ర చెక్‌పోస్ట్‌ను ఆయన శనివారం జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావుతో కలిసి సందర్శించారు. జిల్లాలోని ఏడు నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు ప్రక్రియ విజయవాడలోని నోవా, నిమ్రా మెడికల్ అండ్ ఇంజనీరింగ్ కళాశాలల్లో నిర్వహించనున్నట్లు చెప్పారు. తిరువూరు ఎన్నికల సామాగ్రి, ఈవీ ఎంలను భద్రపరిచేందుకు స్ట్రాంగ్ రూమ్ ఏర్పాట్లు సర్వం సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు. సివిల్ యాప్ ద్వారా ప్రజలు సమస్యలను ఫిర్యాదుచేస్తే గంటలో సంబంధిత అధికారులు పరిష్కారం చేస్తానన్నారు. ఎన్నికల సమాచారం కొరకు తిరువూరు ఆర్‌డిఒ కార్యాలయంలో మీడియా సెల్ ఏర్పాటు చేస్తామన్నారు. నియోజకవర్గానికి మూడు చొప్పున ఫ్లైయింగ్ స్క్వాడ్స్ నియమించామన్నారు. రూ.50 వేలకు మించి నగదును తీసుకెళ్ల కూడదని, ఆపై నగదు తీసుకువెళ్తే తప్పనిసరిగా ఆధారాలు ఉండాలన్నారు. మద్యాన్ని అక్రమంగా రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని సిపి అన్నారు. ఇప్పటికే జిల్లాలో రూ.కోటి నగదు, 2.6 కేజీల బంగారం, 4.4 కేజీల వెండి సీజ్ చేసినట్లు అయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఒ కె.మాధవి, ఎసిపి మురళీ మోహన్, సిఐ అబ్దుల్ నబీ, కమిషనర్ లోవరాజు, తహశీల్దార్ ప్రకాష్ బాబు, ఎంపిడిఒ నాగేశ్వరరావు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.



సరిహద్దు చెక్‌పోస్టును తనిఖీ చేస్తున్న జిల్లా కలెక్టర్ డిల్లీరావు, సిపి క్రాంతి రానా టాటా

చెక్‌పోస్టుల తనిఖీ

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ, జగ్గయ్యపేట నియోజకవర్గాల పరిధి లోనీ పలు చెక్‌పోస్ట్‌లను ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డిల్లీరావు, సిపి క్రాంతి రానా టాటా శనివారం సాయంత్రం పరిశీలించారు. ఎన్నికలవేళ ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని చెక్‌పోస్టుల వద్ద ముమ్మర తనిఖీలు నిర్వహించాలని సిబ్బందిని ఆదేశించారు. నందిగామ మండల పరిధిలోని జొన్నలగడ్డ చెక్ పోస్ట్ వద్ద తనిఖీలు నిర్వహించే ప్రక్రియను పరిశీలించారు. ఏ స్థాయిలో ఎటువంటి వారిని కూడా ఉపేక్షించొద్దని ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా పరిశీలించాలని సిబ్బందిని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా 13 చెక్‌పోస్టులు ఉన్నాయని, మొత్తం రూ.4 కోట్లు నగదు సీజ్ చేసినట్లు తెలిపారు. తెలంగాణ సరిహద్దు ప్రాంతాల్లో ఉన్న చెక్‌పోస్ట్‌లలో మద్యం తరలింపుపై దృష్టి పెట్టినట్లు చెప్పారు. తనిఖీలలో నందిగామ సిఐ హనీష్, ట్రాఫిక్ ఎస్ఐ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ధన, ప్రజాస్వామ్యవాదులకు మధ్య ఎన్నికలు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : రానున్న అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలు ధనస్వామ్య వాదులు ప్రజాస్వామ్యవాదులు మధ్య జరిగే ఎన్నికలని సిపిఐ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ అన్నారు. నోట్లుతో ఓట్లు కొనుగోలు చేసి అందలం ఎక్కాలని బూర్జువా పార్టీలు ఒకవైపు, ప్రజా సమస్యలపై స్పందించి పనిచేసే కమ్యూనిస్టులు ఒకవైపు పోటీ చేస్తున్న తరుణంలో చట్టసభల్లో కమ్యూనిస్టులకు అవకాశం కల్పించాలని సిపిఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ పిలుపునిచ్చారు.లెనిన్‌భవన్‌లో జరిగిన సమావేశంలో పి.తాతారావు అధ్యక్షతన దోనేపూడి శంకర్, జి.కోటేశ్వరరావు మాట్లాడారు.

అవినీతికి కేరాఫ్‌గా విఎంసి

నగర పాలక సంస్థలో అవినీతి వేళ్లూనుకొనిపోయింది. ఈనెల 18వ తేదీన చెత్త తరలింపు వాహనాల కాంట్రాక్టర్ సద్దాం హుస్సేన్‌కు వర్క్ ఆర్డర్ ఇచ్చేందుకు రూ.50 వేలు లంచం తీసుకుంటూ విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన వెహికల్ డిపో ఇన్చార్జి ఎఇ తోట ఈశ్వర్ ఎసిబి అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడిన సంఘటన అందుకు ఉదాహరణ. నగరంలోని ఓ సచివాలయ సెక్రటరీ ఈశ్వర్ గత నాలుగేళ్ల నుండి ఇన్చార్జి ఎఇగా వెహికల్ డిపోలో విధులు నిర్వహిస్తున్నారు. అయితే చెత్త వాహనాల కాంట్రాక్ట్‌కు సంబంధించిన వర్క్ ఆర్డర్ ఇచ్చేందుకు రూ.50 వేలు డబ్బులు డిమాండ్ చేయడం, విసిగివేశారిన సదరు కాంట్రాక్టర్ సద్దాం హుస్సేన్ ఎసిబి అధికారులను ఆశ్రయించడం, వెంటనే ఎసిబి డిసిపి బంగార్రాజు నేతృత్వంలో దాడి చేయడం తెలిసిందే. ఈ నేపథ్యంలో యథారాజా, తథా ప్రజ అన్నట్లుగా నగరపాలక సంస్థ అధికారులు, ప్రజాప్రతినిధుల వ్యవహారశైలి ఉంది. ఇటీవల భర్తీ చేసిన ఆప్కాస్ పరిధిలోకి వచ్చే కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగాల ద్వారా కొందరు సొమ్ము చేసుకున్నారని విపక్షాలు ఆరోపిస్తున్నాయి. విఎంసి స్థాయీ సంఘ సమావేశాల అజెండాలోకి పలు అంశాలను తీసుకొచ్చినందుకుగాను ప్రతి అంశానికి ఓ రేటు కట్టి భారీ ఎత్తున డబ్బు వసూలు చేస్తున్నారని పలువురు సభ్యులే ఆరోపణలు చేస్తున్నారు. భూ దందాలు, అక్రమ ఇళ్ల నిర్మాణాలు, భూ బదలాయింపులు, ఎస్టేట్ ఆస్తుల మ్యూటేషన్, వాటి లీజుల రెన్యువల్, ఇంజినీరింగ్ విభాగానికి సంబంధించిన పలు పనులకు ఆర్డర్ ఇచ్చినందుకు ముడుపులు వసూలు చేయడం, బిల్లులు చేసినందుకు కమీషన్ తీసుకోవడం.... ఇలా ప్రతి దశలో ముడుపుల వ్యవహారం బాహాటంగానే జరుగుతున్నట్లు విమర్శలు వస్తున్నాయి. డబ్బు ముట్టచెప్పనిదే విఎంసిలో పని కాదనే స్థితికి పరిస్థితి వచ్చిందని ప్రచారం జరుగుతోంది. ఇంజినీరింగ్, ప్రజారోగ్య విభాగం, యుసిడి, ఉద్యానవనం తదితర విభాగాల్లో వంద పోస్టులకు పైగా భర్తీ చేసేందుకు సుమారు రూ.4 కోట్ల వరకు చేతులు మారినట్లు విపక్షాలు ఆరోపిస్తున్నాయి. విఎంసికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు కుమ్మక్కై కోట్లాది రూపాయలు కాజేశారని, దీనిని నిరూపించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ఇటీవల సిపిఎం నేతలు సవాల్ విసిరారు. దీనిని ఒక్కరు కూడా ఖండించిన దాఖలాలు లేవు. ఇదే రీతిలో పలు విభాగాల్లోని దిగువ స్థాయి ఉద్యోగాలను డబ్బుల వసూళ్ల ద్వారా రెండో వ్యక్తికి తెలియకుండా రాజకీయ నేతల అండతో భర్తీ చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. బుడమేరు వంతెన ప్రాంతంలో విలువైన స్థలాలను కబ్జా చేయడం, వాటిని విక్రయించుకోవడం, చేతులు మార్చుకోవడం వంటికి ఇటీవలకాలంలో పెద్ద దుమారం రేపాయి. టౌన్‌ప్లానింగ్లో గృహాలకు ప్లానింగ్ ఇవ్వడానికి, ఫీజు చెల్లించకుండా, వాటి నిర్మాణాలను రాత్రికి రాత్రే పూర్తి చేసుకున్నందుకు భవన యజమానుల దగ్గర నుంచి అడిగినంత నగర ప్రజలు సమర్పించుకోక తప్పడం లేదని బాధితులే చెబుతున్నారు. పలువురు కార్పొరేటర్లే బినామీల ద్వారా కోట్లాది రూపాయల విలువైన విఎంసి పనులు చేజిక్కించుకోవడం సర్వసాధారణంగా మారిపోయిందని చెబుతున్నారు.

వీక్షణం

- వి.హెచ్.రాజు

ప్రజలకు అండగా నిలిచే వారిని గెలిపించాలి

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు

ప్రజాశక్తి అజిత్ సింగ్ నగర్ : నిర్లక్ష్యానికి గురైన విజయవాడను మారుద్దాం అంటూ ఇంటింటికీ కరపత్రాలు పంపిణీ చేస్తూ సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు పాదయాత్ర నిర్వహించారు. శనివారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మార్పు కోసం నీతివంతమైన రాజకీయాలతో ప్రజలకు అండగా నిలిచే వామపక్షాలను, లౌకిక శక్తులను బలపరచాలని కోరారు. చెత్త పన్ను లేకుండా ఇంటి పన్ను కరెంటు ఛార్జీలు వంటగ్యాస్, పెట్రోలు ధరలు తగ్గాలన్న నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని నీటి మీటర్లు స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలని సిపిఎం పోరాడుతోందన్నారు. ఇఎస్ఐ, పిఎఫ్ కాంట్రాక్టు ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని కార్మికులకు కనీస వేతనాలు రూ.25వేలివ్వాలని ప్రమాద భీమ 25 లక్షలు ఇవ్వాలని బడా కార్పొరేట్ నుండి రక్షణ కల్పించాలని ఉపాధి కల్పించి అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు ఇవ్వాలని కోరుతూ ప్రజలకు అండగా సిపిఎం నిలుస్తోందన్నారు. బిజెపి, టిడిపి, జనసేనను ఓడించాలని ఒకే మాట ఒకే బాట ఒకే సిద్ధాంతం జనం కోసం నిలిచే సిపిఎం కమ్యూనిస్టులను గెలిపించాలని కోరారు. సింగ్ నగర్ రెండో ఫ్లైఓవర్ నిర్మించాలని పోరాటం చేస్తుంది సిపిఎం మాత్రమే అన్నారు. రాజరాజేశ్వరి పేటలో ఇళ్ల స్థలాలు, పట్టాలిప్పించాలని పోరాటాలు చేస్తున్నది సిపిఎం మాత్రమే అని, రాజరాజేశ్వరి పేటలో ఇళ్లస్థలాలు రావాలన్నా పట్టాల ఇవ్వాలన్న సిపిఎం పార్టీ అధికారంలోకి వస్తే ఒక్క నెలలోపే పట్టాల పంపిణీ చేస్తామని తెలిపారు. ప్రజా సమస్యలపై పోరాడే సిపిఎంను బలపరచాలని కమ్యూనిస్టులకు అండగా నిలబడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సిటీ కార్యదర్శి బి.రమణరావు, న్యూ రాజరాజేశ్వరి పేట కార్యకర్తలు, డివిజన్ ఇంచార్జ్ కార్యదర్శులు పాల్గొన్నారు.

విజయవాడ : పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలు ఎదుర్కోవాలంటే శాసనసభలో కమ్యూనిస్టులు ఉండాలని, సెంట్రల్‌లో కమ్యూనిస్టులను గెలిపించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు అన్నారు. విజయవాడ మాచవరం, మారుతి నగర్ ప్రాంతాల్లో నిర్వహించిన పాదయాత్రలో ఆయన ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మధ్యతరగతి ప్రజల నడ్డి విరిచాయన్నారు. పేదలను అణగదొక్కాయన్నారు. ప్రభుత్వాల విధానాలతో చిన్నా, మధ్యతరగతి వ్యాపారులు సర్వనాశనం అవుతున్నారన్నారు. ధరలు, పన్నుల భారాలతో సామాన్య మధ్యతరగతి ప్రజలు చితికిపోతున్నారు. పాలకులు కార్పొరేట్లకు ఊడిగం చేస్తూ ప్రజలను పీల్చి పిప్పి చేస్తున్నారు. కేంద్రంలో మోడీ నిరంకుశ పాలన సాగిస్తున్నారు. సి.బి.ఐ, ఇడీలను ప్రతిపక్షాల నోరు అణిచివేయడానికి సాధనాలుగా వాడుకుంటున్నారన్నారు. నిరంకుశ బిజెపి మోడీతో ప్రత్యక్షంగా తెలుగుదేశం, పరోక్షంగా వైసిపి అంటకాగటం ఆత్మహత్యాసాదృశ్యమన్నారు. బిజెపి ప్రాంతీయ పార్టీలను మింగేస్తోందని, అణిచివేస్తుందని, రాష్ట్రాల హక్కులను హరిస్తోందని అన్నారు. పాదయాత్రలో సిపిఎం నేతలు బి.రమణరావు, జి.నటరాజ్, కోట కళ్యాణ్, టి.ప్రవీణ్ , ఎస్.కె. ఆశ, షకీలా, తదితరులు పాల్గొన్నారు.



సింగ్ నగర్ పాదయాత్రలో మాట్లాడుతున్న బాబూరావు



మాచవరంలో టీచర్లతో మాట్లాడుతున్న బాబూరావు

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలి : జడ్జి

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : విద్యార్థులు విద్యతో పాటు అన్ని రంగాలపై ఆసక్తి పెంచుకొని ఆల్ రౌండర్ గా ఎదగాలని హైకోర్టు జడ్జి జస్టిస్ గన్నమనేని రామకృష్ణ ప్రసాద్ అన్నారు. గంగూరులోని హిబ్లూ మింగ్ డేల్ ఇంటర్నేషనల్ స్కూల్ ఫౌండర్స్ డే వేడుకలు శనివారం స్కూల్ ఆవరణలో జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న హై కోర్టు జడ్జి జస్టిస్ గన్నమనేని రామకృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యం ఏర్పాటు చేసుకొని దానికి అనుగుణంగా ముందుకు వెళ్ళాలని అన్నారు. నేటి పోటీ ప్రపంచంలో విద్యారంగంలో ఎన్నో మార్పులు వస్తున్నాయని వాటికి అనుగుణంగా విద్యార్థులు స్కిల్స్ పెంచుకోవాలని అన్నారు. బ్లూ మింగ్ డేల్ స్కూల్‌లో చక్కటి వసతులు, మంచి క్వాలిఫైడ్ విద్యని అందిస్తున్నారని ఈ సందర్భంగా స్కూల్ యాజమాన్యాన్ని అభినందించారు. అలాగే ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో పాటు, తల్లితండ్రుల ను, ఉపాధ్యాయులను గౌరవించాలని అన్నారు. నలంద ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూట్ చైర్మన్ విజయబాబు అట్లూరి మాట్లాడుతూ విద్యార్థులకు చక్కటి విలువలతో కూడిన విద్యను అందించాలనే ఉద్దేశంతో ఐబి కరిక్యులంతో విద్యను అందిస్తున్నామని అన్నారు. విద్యా రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ఎప్పటికపుడు మార్పులు చేస్తూ విద్యను అందిస్తున్నామని అన్నారు. విద్యతో పాటు ఆల్ రౌండ్ నైపుణ్యం అందించాలనే ఉద్దేశంతో చక్కటి కమ్యూనికేషన్ స్కిల్స్, స్పోర్ట్స్, పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ హర్ సిమ్రాన్ కౌర్, పలువురు ఉపాధ్యాయులు, తల్లి దండ్రులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రముఖులు

అరుణ్ ఐస్ క్రీమ్ నూతన రుచులు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ప్రముఖ ఐస్ క్రీమ్ బ్రాండ్ అరుణ్ ఐస్ క్రీమ్ వేసవి సందర్భంగా సరికొత్త రుచులను తేసుకువచ్చినట్లు, సన్ రైజర్స్‌తో భాగస్వామిగా ఉంటున్నట్లు సంస్థ ఎం.రాజేష్ తెలిపారు. నగరంలోని సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ టీ - 20 కప్ 2024కు అధికారిక ఐస్‌క్రీమ్ పార్టనర్‌గా ఉన్నామని తెలిపారు. ఆంధ్ర, తెలంగాణ ప్రాంతాల్లో తమ సంస్థ రుచులను అందించనున్నట్లు తెలిపారు. రానున్న వేసవి సందర్భంగా అరుణ్ ఐస్ క్రీమ్ ఉత్పత్తులు అందజేస్తామని తెలిపారు.